RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక : 325 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | మంగళవారం, జూన్, 17, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 2 | ISSUE NO : 325 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Tuesday, June,17,2025 | PAGES : 8 RS : 4 /- |




కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు

## పిల్

ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని వివరణ

విచారణ వాయిదా వేసిన కోర్టు

హైదరాబాద్, జూన్16,తెలంగాణ దిశ: తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళినాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు.



## రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి

# వసతులు

కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయండి

అవసరాలు, నిధులపై నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,జూన్16,తెలంగాణ దిశ: తెలంగాణ రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని.. ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి. ఎంత మేర నిధులు కావాలి, తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు, ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి ఎన్ఎంసీ రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు.



ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

## విడుదల

హైదరాబాద్, జూన్16,తెలంగాణ దిశ: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను అధికారులు సోమవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఫస్టియర్ 67.4శాతం, సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఫస్టియర్‌లో బాలికలు 73.88శాతం, బాలురు 61.75శాతం మంది పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47శాతం, బాలురు 48.54శాతం మంది పాసయ్యారు. మే 22 నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలను నిర్వహించగా, 4,13,880 మంది మంది పరీక్షలు రాశారు. ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత పెరిగింది. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ ఉత్తీర్ణత శాతం పెరగడం గమనార్హం. ఈ సారి ఫస్టియర్లో 67.4శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది.

## సిరిచేసేందుకు రోజుకు 18గంటల కష్టం

రైతునేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం ఉందన్న భట్టి

రంగారెడ్డి,జూన్16 ,తెలంగాణ దిశ: రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక్షప్రసారం చేసింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిదన్నారు వాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు.



బీఆర్ఎస్ వందేళ్ల

# విధ్వంసం



యోగా ప్రతి ఒక్కరి జీవితంలో

## భాగం కావాలి

అధికారులకు పలు సూచనలు చేసిన బాబు

విశాఖపట్నం,జూన్16,తెలంగాణ దిశ: యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాఖలో ఈ నెల 21న నిర్వహించబోతున్న యోగా దినోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. భద్రత ఏర్పాట్లపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమం చేపడుతున్నాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులకు ఎక్కేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి. సెక్రటేరియట్ యూనిట్ సిబ్బంది పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని ఏర్పాటు చేస్తే జవాబుదారీతనం ఉండదు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పని చేయాలి. యోగా నిర్వహణలో కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మందికి ఒకే ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నాం' అని చంద్రబాబు అన్నారు.

తెలంగాణ టీడీపీకి కాలం

## కలిసొస్తుందా..?

హైదరబాద్,జూన్ 16,తెలంగాణ దిశ: తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తారా? ఇతర పార్టీల నుంచి నాయకులు చేరుతారా? ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి నేతలు తిరుగు ముఖం పడతారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల ఓ మీడియా ఇంటర్వ్యూలో చంద్రబాబు సంచలన అంశాలు బయటపెట్టారు. తెలుగుదేశం జాతీయ పార్టీగా అవతరించనుందని జోస్యం చెప్పారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు అండమాన్ నికోబార్ దీవుల్లోతెలుగుదేశం పార్టీ ఉనికి చాటుకున్న విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. దీంతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆశ కనిపిస్తోంది.తెలంగాణలో ఏర్పడిన రాజకీయ శూన్యతను తెలుగుదేశం పార్టీ భర్తీ చేస్తుందని వారంతా ఆశాభావంతో ఉన్నారు.



కాళేశ్వరంతో ఏమాత్రం

## ఉపయోగం లేదు

- ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
- గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్16,తెలంగాణ దిశ: కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్టానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# నాగార్జున నగర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా





## - కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

**చర్లపల్లి, జూన్ 16, (తెలంగాణ దిశ)** :చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ కాలనీ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బొంతు శ్రీదేవి యాదవ్ హామీ ఇచ్చారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు యావపురం రవి విజ్ఞప్తి మేరకు సోమవారం ఆమె జిహెచ్ఎంసి ఏఈ స్వరూప, వర్క్ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ లతో కలసి కాలనీలో పర్యటించారు. కాలనీలోని వివిధ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని రోడ్డు నెంబర్ 1 బీటీ రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. కాలనీలోని దెబ్బతిన్న మిగిలిన అంతర్గత రోడ్లను త్వరలో పునర్ నిర్మిస్తామన్నారు, అత్యవసరంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండడానికి ప్రస్తుతానికి అవసరమైన చోట పాట్ హొల్స్ ను పూడిచి, ప్యాచ్ వర్క్ చేయాలని అధికారులను సూచించారు. ప్రభుత్వానికి నివేదికలు పంపి అంతర్గత రోడ్ల పునర్నిర్మాణం పనులను పూర్తి చేస్తానన్నారు. ప్రజల అభ్యర్థన మేరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలున్న చోట యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టాలని జలమండలి అధికారులకు సూచించారు. వీధి దీపాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్ నెంబర్ 2 గౌడ స్మశానాటిక వద్ద విజయలక్ష్మి టెక్స్ టైల్స్ యజమాని సురేష్ సౌజన్యంతో సీసీ కెమెరా అనౌన్స్ మెంట్ మైక్ ఏర్పాటు చేసేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోపాల్ యాదవ్, మహేందర్ గౌడ్, శ్రీశైలం, సాధిక్, నాగరాజు, సాయి వివేక్, వెంకటేష్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కాసుల పోచయ్య గౌడ్, శ్రీకాంత్ యాదవ్, రఘుగౌడ్, మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు నీరజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయంలో బోరు పనులను ప్రారంభం





**కాప్రా, జూన్ 16, (తెలంగాణ దిశ)** :ఉప్పల్ నియోజకవర్గం కాప్రా ఓల్డ్ విలేజ్ లో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయంలో దేవాలయ ధర్మకర్తల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు పనులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి బోరు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో నీటి సమస్యతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకుని దాతల సహకారంతో నూతన బోరు వేయించిన దేవాలయ కమిటీ దీంతో దేవాలయంలో నీటి సమస్య తీరిందని అన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తల కమిటీ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా ఏ సమస్య ఉన్న పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. పదవులు శాశ్వతం కాదని పదవి లేకున్నా ప్రజల్లో ఉండి ప్రజా సేవలో పాలుపంచుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓ కృష్ణమాచార్యులు, మాజీ కార్పొరేటర్ ధన్ పాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారామ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి,కాంగ్రెస్ కాప్రా డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, ఏఎస్ రావునగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,డైరెక్టర్ పూర్ణయాదవ్,మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ క్లర్క్ శ్రీనివాస్ గౌడ్, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు పి. బాబురావు, పడమటి మల్లారెడ్డి, నరేందర్ గౌడ్,జి సత్యనారాయణ, యు. వినోద్, ఆలయ ప్రధానార్చకులు రవి మూర్తి శర్మ, కాంగ్రెస్ నాయకులు రాకేష్ యాదవ్, భూపాల్ రెడ్డి, టి శ్రీహరి, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు






**కుత్బుల్లాపూర్, జూన్ 16, (తెలంగాణ దిశ)** :కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా అభిప్రాయ సేకరణ సమావేశం సోమవారం కొంపల్లి కెవిఆర్ కన్వెన్షన్ లో జరిగింది. కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పార్టీ నూతన కమిటీల ఏర్పాటుకు ప్రతిపాదన జాబితాలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయ సేకరణ సమావేశానికి పార్టీ పరిశీలకులు పారిజాత నర్సింహ రెడ్డి, దుర్గం భాస్కర్ హాజరయ్యారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్, మాజీ టీపీసీసీ కార్యదర్శి భూపతి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాష్ట్రంలో నూతన కమిటీల ఏర్పాటు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కార్యకర్తలను గుండెలో పెట్టుకునే పార్టీ కాబట్టి కార్యకర్తలు, నాయకులు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. పార్టీ పదవులు అందిన, అందకపోయినా పార్టీ నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దని సూచించారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉండి గుర్తింపుని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్ల పక్కన చెత్త కుప్పలు..., స్వైర విహారం చేస్తున్న కుక్కలు

## - పట్టించుకోని మున్సిపల్ అధికారులు
## - ప్రమాదాలకు గురవుతున్న కాలనీవాసులు
## - గుబురుగా పెరిగిన చెట్లు.. వీధి దీపాలు లేకపోవడంతో ప్రమాదాలు





**దమ్మాయిగూడ, జూన్ 16, (తెలంగాణ దిశ)** :దమ్మాయిగూడ అంజనాద్రి నగర్ నుంచి శ్రీ చైతన్య స్కూల్ కు వెళ్లే దారిలో రోడ్ల పక్కన చెత్త కుప్పలు పేరుకు పోవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. కొంతమంది కాలనీవాసులు మున్సిపల్ చెత్త రిక్షాలకు ఇవ్వాల్సిన చెత్తను మూటలు కట్టి రోడ్ల పక్కన వేస్తున్నారు. దీంతో కుక్కలు ఆ మూటలను తీసుకువచ్చి రోడ్లమీద పడేస్తున్నాయి. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా అంజనాద్రి నగర్ నుంచి శ్రీ చైతన్య స్కూల్ కు వెళ్లే దారిలో కట్టమీద చెత్త ప్యాకెట్లను విసిరి వేసి వెళ్తున్నారు. ఈ విషయమై గతంలో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ లాభం లేకుండా పోతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త కుప్పలుగా పేరుకుపోవడం వల్ల కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పాదచారులపైకి ఎగబడుతున్నాయి. చిన్నపిల్లలను స్కూలుకు తీసుకు వెళ్తున్న తల్లిదండ్రుల పైకి పరిగెత్తుకుని వస్తున్నాయి. దీంతో వారు ప్రమాదానికి గురవుతున్నారు. ఈ దారిలో రాకపోకలు సాగించే వాహనదారులు సైతం అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దుర్గంధమైన వాసన వెదజల్లుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కట్టకు ఇరువైపులా చెట్లు పెరిగిపోవడంతో సాయంత్రం వేళల్లో ఈ దారిలో వెళ్లాలంటే భయాందోళనలకు గురికావాల్సి వస్తుంది. వీధి దీపాలు లేకపోవడంతో పాటు చెట్లు గుబురుగా పెరగడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. గుబురుగా పెరిగిన చెట్లను కటింగ్ చేయడంతో పాటు విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. అదే విధంగా కట్ట రోడ్డు పక్కన చెత్త వేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. చెత్తను తొలగించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఇప్పటికైనా దమ్మాయిగూడ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన చేస్తాడు హెచ్చరించారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజులలో రాయితీ ఇవ్వాలి

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఏఎస్ రావునగర్, జూన్ 16, (తెలంగాణ దిశ)** :కార్పొరేట్ స్కూళ్లలో చదువుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఫీజులలో 50 శాతం వరకు రాయితీ ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విద్యాసంస్థల యాజమాన్యాలను కోరారు. ఏఎస్ రావునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థుల తల్లిదండ్రులు చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలుసుకొని కార్పొరేట్ స్కూళ్లలో చదువుకుంటున్న తమ చిన్నారులకు ఫీజులలో రాయితీ ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో కార్మిక, పేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉంటాయన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులలో రాయితీ ఇచ్చేలా చూడాలన్నారు.
ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీలో సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, చర్లపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నేమురి మహేష్ గౌడ్, వాకిటి అనిలారెడ్డి, భాగ్య లక్ష్మి, కళావతి, తక్కల్ల వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టేది నరేంద్ర మోడీ నాయకత్వమే

## - బిజెపి ప్రగతి నగర్ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి






**కుత్బుల్లాపూర్, జూన్ 16, (తెలంగాణ దిశ)** :భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనకు సంబంధించి కార్యాశాలను సోమవారం ప్రగతి నగర్ లో ఏర్పాటు చేసారు. భారతీయ జనతా పార్టీ ప్రగతినగర్ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాకతీయ హిల్స్ పార్కులో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి బిజెపి పతాక ఆవిష్కరణ చేశారు. తదనంతరం ప్రగతినగర్ లో నెలకొన్న సమస్యలపై రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిని స్థానిక బిజెపి నాయకులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం విగ్నేష్ మాట్లాడుతూ మోడీ పారదర్శక, సుపరిపాలన వలన దేశం సురక్షితంగా ఉందని అన్నారు. మేకిన్ ఇండియా ద్వారా దేశం సొంతంగా తయారు చేసుకున్న మిస్సైల్ తో ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషించిందని తెలిపారు. రానున్న రోజుల్లో భారతదేశం విశ్వ గురువుగా మారటం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎస్. రాజు, ప్రధాన కార్యదర్శులు మదన్ గౌడ్, సాయి కిషోర్, సీనియర్ నాయకులు మందపాటి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, శివ కుమార్ గుప్తా, నల్లమోతు నరేష్ కార్యదర్శులు లక్ష్మి, విత్తనాల సతీష్, యువమోర్చా నాయకులు అనిరుద్ర, మైనార్టీ మోర్చా నాయకురాలు భారతి జెన్, మహిళా మోర్చా నాయకురాలు మోక్ష శ్రీ, కోశాధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిపిసిసి మాజీ అధ్యక్షులు హనుమంతరావు జన్మదిన వేడుకలు

## - భారీ కేక్ ను కట్ చేసిన విహెచ్



**అంబర్ పేట్, జూన్ 16, (తెలంగాణ దిశ)** : ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యుడు, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంత రావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. డిడి కాలనీలోని ఆయన నివాసంలో జరిగిన వేడుకల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో 80 కిలోల భారీ కేక్ ను ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు లక్ష్మణ్ యాదవ్, పిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, పిసిసి ఉపాధ్యక్షుడు అఫ్సర్ యూసుఫ్ జాహీ, పంజాల వెంకటేష్, శ్రీమంత్ గిరి, అనిల్ కోటం, నరేష్ గౌడ్ , రామ్మోహన్, వికాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వంపుగూడ నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధికి విరాళం




**ఏఎస్ రావునగర్, జూన్ 16, (తెలంగాణ దిశ)** :కాప్రా డివిజన్ పరిధిలోని వంపుగూడ నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ రూ. 15 వేల విరాళాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానసిక ప్రశాంతతను చేకూరు స్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎదుటివారిని గౌరవించడం, పేదలకు తోచిన విధంగా సాయపడటం అలవర్చుకోవాలన్నారు. ఆధ్యాత్మికత తగ్గిపోవడంతోనే ప్రజలు మానసిక రుగ్మతలకు గురై ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అనేక సమస్యలకు మానసిక ఒత్తిడే మూల కారణమన్నారు. ప్రస్తుతం ప్రపంచ మానవాళి శాంతియుత జీవితానికి ఆలయాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోనాల పండుగ నిర్వహణ నిధుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జూన్ 16,(తెలంగాణ దిశ)** :నియోజకవర్గం పరిధిలోని వివిధ ఆలయాలలో బోనాల పండుగ నిర్వహణ కోసం ప్రభుత్వం ఇచ్చే నిధుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ప్రభుత్వం బోనాల పండుగ కోసం ప్రత్యేక నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బోనాల కోసం నిధులను విడుదల చేసిందన్నారు. అంగరంగ వైభవంగా బోనాల నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఆయా దేవాలయాల్లో బోనాల పండుగ నిర్వహించే ఆలయ కమిటీల ప్రతినిధులు ప్రభుత్వం విడుదల చేసే నిధుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఎన్ జి ఆర్ ఐ సమీపంలోని హనుమాన్ దేవాలయం వద్ద దరఖాస్తు ఫారాలు ఇవ్వాలని కోరారు.


BONALU-2025
REQUIRED DOCUMENTS

1)Application form on the temple letter head:
2)Temple Photos:
3)Temple Bank Account No.& IFSC Code Details:
4)Aadhar Card of the Managing Authority & Cell.No.
5)Utilization Certificate with bills
6) Previous year Cheque Xerox
7) Revenue Stamps (2)

# సంపాదకీయం

## మోడీ దౌత్య ఫలితం

ముంబయి దాడుల నిందితుడు తహవ్వుర్‌రాణాను అమెరికా భారత్‌కు అప్పగించింది. ముంబయి దాడులకు బాధ్యుడైన తహవ్వుర్ రాణాను అమెరికా అప్పగించిందని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) తెలిపింది. అప్పగింత ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు రాణా.. అమెరికాలో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారని ఎన్‌ఐఏ తెలిపింది. తేదీ 26 నవంబర్ 2008, ముంబైలో ఉగ్రవాద దాడి జరిగిన రోజు ఇదే. ఈ దాడి జరిగి దాదాపు 17 సంవత్సరాలు అయ్యింది. కానీ ఈ కుట్రలో నిందితులైన చాలా మందికి ఇంకా శిక్ష పడలేదు. ముంబై ఉగ్రవాద దాడుల సూత్రధారి తహవ్వుర్ రాణాను ఎట్టకేలకు అమెరికా నుండి భారతదేశానికి తీసుకువచ్చారు. ఇప్పుడు ఈ ఉగ్రవాద దాడిని ఎలా చేశారు..? ఏ కుట్ర పన్నారో త్వరలో బయటపడనుంది. కుట్ర వెనుక దాగి ఉన్న అన్ని రహస్యాలు బయటపడతాయి. ముంబై దాడుల ప్రధాన నిందితుడు తహవూర్ రాణాను ఎన్‌ఐఏ అధికారులు పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అక్కడి నుంచి ఎన్‌ఐఏ అతని 18 రోజుల కస్టడీకి తీసుకుంది. నిందితుడు తహవూర్ రాణా అమెరికాలో నివసిస్తున్న పాకిస్తానీ పౌరుడు. రాణాను ఉరితీయాలనే డిమాండ్ ఉంది. అయితే భారతదేశంలో రాణా తరుపున కేసును వాదించడానికి, అతనిని ఉరి నుండి కాపాడటానికి, న్యాయవాది పియూష్ సచ్‌దేవా వకల్తా పుచ్చుకున్నాడు. రాణాకు చట్టపరంగా ఉన్న దారులన్నీ మూసుకుపోవడంతో ఆయన అప్పగింత సాధ్యపడిందని తెలిపింది. తహవ్వుర్ రాణా 2013లో ఆయన స్నేహితుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీతో కలిసి ముంబై దాడులకు పాల్పడినందుకు, డెన్మార్క్‌లో దాడికి ప్రణాళిక వేసినందుకు అమెరికాలో ఆయన దోషిగా తేలారు. ఈ కేసుల్లో, తహవ్వుర్ హుస్సేన్ రాణాకు అమెరికా కోర్టు 14 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. భారీగా ఆయుధాలు ధరించి శిక్షణ పొందిన పది మంది లష్కరే తోయిబా ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న ముంబయిలోని అనేక ప్రదేశాలు, ప్రసిద్ధ భవనాలపై దాడులు చేశారు. ఈ దాడులు నాలుగు రోజుల పాటు కొనసాగాయి. 160 మందికి పైగా మరణించారు. ముంబయి నగరం 2008 నవంబర్ 26వ తేదీ రాత్రి, అకస్మాత్తుగా తుపాకీ కాల్పుల శబ్దంతో దద్దరిల్లింది. దాడి చేసిన వ్యక్తులు ముంబయిలోని రెండు ఫైవ్ స్టార్ హోటళ్ళు, ఒక ఆసుపత్రి, రైల్వే స్టేషన్లు, ఒక యూదు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. మొదట్లో ఇంత పెద్ద దాడి జరుగుతుందని ఎవరూ ఊహించలేదు. కానీ క్రమంగా దాడి తీవ్రత అర్థమయింది. నవంబర్ 26వతేదీ రాత్రి, ఉగ్రవాద నిరోధక దళం చీఫ్ హేమంత్ కర్కరే సహా ముంబయి పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. లియోపోల్డ్ కేఫ్, ఛత్రపతి శివాజీ టెర్మినల్ వద్ద ప్రారంభమైన ఈ మారణకాండ తాజ్ మహల్ హోటల్ వద్ద ముగిసేలోపు దీనిని ఆపేందుకు భద్రతా సిబ్బందికి 60గంటల సమయం పట్టింది. 160మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. దాడిచేయడానికి వచ్చినవారు రెండు గ్రూపులుగా విడిపోయినట్టు ముంబయి పోలీసులు, దర్యాప్తు అధికారులు చెప్పారు. వీరిలో ఇద్దరు వ్యక్తులు లియోపోల్డ్ కేఫ్‌లోకి చేరుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కేఫ్‌కి ఎక్కువగా విదేశీయులు వస్తుంటారు. అక్కడ ఉన్న ప్రజలకు ఏం జరుగుతుందో అర్థమయ్యేలోపే వారు విచక్షణారహితంగా తూటాలు పేల్చి అక్కడి నుంచి పారిపోయారు. అధికారిక గణాంకాల ప్రకారం, లియోపోల్డ్ కేఫ్‌లో జరిగిన కాల్పుల్లో 10 మంది మరణించారు. దేశంలో అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో.. ముంబయిలోని ఛత్రపతి శివాజీ టెర్మినస్ కూడా ఒకటి .ఆ సమయంలో అక్కడ పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఉన్నారు. దుండగులు ఒక్కసారిగా విచక్షణారహితంగా తూటాలు పేల్చారు. ఈ కాల్పుల్లో అజ్మల్ అమీర్ కసబ్, ఇస్మాయిల్ ఖాన్ పాల్గొన్నారని దర్యాప్తు అధికారులు తెలిపారు. తరువాత అజ్మల్ అమీర్ కసబ్ పట్టుబడ్డారు కానీ ఇస్మాయిల్ ఖాన్ చనిపోయారు. ఈ కాల్పుల్లో 58 మంది మరణించారు. పెద్దమొత్తంలో మందుగుండు సామగ్రితో దుండగులు ఈ హోటల్‌లోకి ప్రవేశించారు. ఆ సమయంలో అక్కడ 350 మందికి పైగా ఉన్నారని భావిస్తున్నారు. వారిలో చాలా మందిని దుండగులు బందీలుగా చేసుకున్నారు. దాడి చేసిన ఇద్దరు దుండగులను జాతీయ భద్రతా దళ సిబ్బంది హతమార్చారు. తాజ్ మహల్ హోటల్‌లో చెలరేగిన అగ్నిప్రమాదం ప్రజల గుండెల్లో అలానే ఉంది. కాల్పులు, పేలుళ్ల మధ్య, తాజ్ మహల్ హోటల్ కాలిపోవడాన్ని వారింకా మరచిపోలేరు. ఈ భవనం 105 సంవత్సరాల పురాతనమైనది. గేట్ వే ఆఫ్ ఇండియా సమీపంలో ఉన్న ఈ హోటల్‌కి ఎక్కువగా విదేశీ పర్యటకులు వస్తుంటారు. ఇక్కడి నుంచి సముద్ర తీరం కూడా కనిపిస్తుంది. హోటల్‌పై దాడి జరిగినప్పుడు, భోజన సమయం కావడంతో అక్కడ చాలా మంది గుమిగూడి ఉన్నారు. అప్పుడు దుండగులు అకస్మాత్తుగా కాల్పులు మొదలుపెట్టారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, తాజ్ మహల్ హోటల్‌లో 31 మంది మరణించారు. దాడి చేసిన నలుగురు వ్యక్తులు భద్రతా సిబ్బంది చేతిలో చనిపోయారు. కామా హాస్పిటల్ అనేది ఓ చారిటీ ఆసుపత్రి, దీనిని 1880లో ఒక సంపన్న వ్యాపారవేత్త నిర్మించారు. ముంబయి పోలీసుల కథనం ప్రకారం, నలుగురు దుండగులు ఒక పోలీసు వ్యాన్‌ను హైజాక్ చేసి, ఆపై ఆపకుండా కాల్పులు జరిపారు. ఈ క్రమంలో వారు ఆసుపత్రిలోపలికి కూడా ప్రవేశించారు. ఆసుపత్రి బయట జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాద నిరోధక దళం అధిపతి హేమంత్ కర్కరే, ముంబయి పోలీసులకు చెందిన అశోక్ కామ్టే, విజయ్ సలాస్కర్ మరణించారు. దుండ గులు నారిమన్ హౌస్‌ను కూడా లక్ష్యంగా చేసుకు న్నారు. దీనిని చాబాద్ లుబావిచ్ సెంటర్ అని కూడా పిలుస్తారు. నారిమన్ హౌస్‌లో కూడా అనేక మందిని బందీలుగా చేసుకున్నారు దుండగులు. ఈ భవనం యూదులకు సహాయం చేయడానికి నిర్మించిన కేంద్రం, ఇక్కడ యూదు పర్యటకులు కూడా తరచుగా బస చేసేవారు. ఈ కేంద్రంలో యూదు గ్రంథాల లైబ్రరీ, ప్రార్థనా స్థలం కూడా ఉన్నాయి. దుండగుల ఆట కట్టించేందుకు ఎన్ఎస్‌జీ కమాండోలు ఈ భవనం పక్కనున్న భవనంపైకి హెలికాప్టర్ నుంచి దిగారు. ఎస్ఎస్‌జీ కాల్పుల్లో దుండగులు మరణించారు. అయితే దుండుగుల అదుపులోని బందీలు కూడా చనిపోయారు. ఆ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు వ్యక్తులు, ఇద్దరు దుండగులు మరణించారు. చాబాద్ హౌస్‌పై జరిగిన దాడిలో, దానిని నడిపిన గాబ్రియల్, ఆయన భార్య రివ్కా కూడా మరణించారు.

# ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంక





**హైదరాబాద్, జూన్ 16, (తెలంగాణ దిశ)**
సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. ప్రియాంక సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కమిషనర్‌గా వ్యవహరించిన హరీష్ నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. 2018 బ్యాచ్ కు చెందిన ప్రియాంక గతంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ డిప్యూటీ సెక్రటరీగా, సూర్యాపేట పెద్దపల్లి అదనపు కలెక్టర్ గా, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేశారు. అదేవిధంగా కరీంనగర్ జెడ్ పి సీఈఓ గా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 13 కేంద్రాల నుండి ఒలంపిక్ డే రన్



**- విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు**
**- సమీక్షా సమావేశం నిర్వహించిన జితేందర్ రెడ్డి**

**హైదరాబాద్, జూన్ 16, (తెలంగాణ దిశ) :** ఈనెల 23న జరిగే ఒలంపిక్ డే రన్ నగరంలోని 13 కేంద్రాల నుండి బయలుదేరి ఎల్ బి స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ కు చేరుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఒలంపిక్ డే రన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే ఘనంగా దాదాపు 13 కేంద్రాల నుండి ఒలంపిక్ డే రన్ ప్రారంభమవుతుందని అన్నారు. క్రీడాకారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు వివిధప్రభుత్వ శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి, డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి, కోశాధికారి సతీష్ గౌడ్ పలు అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# "ఆక్సికేర్" ఉచిత వైద్య శిబిరానికి స్పందన







మల్లాపూర్, జూన్ 16, (తెలంగాణ దిశ) : ఈసీఐఎల్ లోని ఆక్సికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం మల్లాపూర్ డివిజన్ఎన్‌టిఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఆక్సికేర్ హాస్పిటల్ ఎండి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో వివిధ విభాగాల డాక్టర్లు వైద్య శిబిరానికి హాజరైన వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండి చైతన్య రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజంలోని పేద బడుగు బలహీనవర్గాల కోసం ఉచిత వైద్య సేవలు అందిస్తూ సేవలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. వాసుచారీ, ఉపాధ్యక్షులు వి. అరుణ్, పి. శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆర్. మధు, సలహాదారులు కె. భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాల్లో పెరిగిన ఆస్తి పన్ను..!

**కాకినాడ,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్ పట్టణాలలో ఆస్తి (ఇంటి) పన్నులు పెర గడం వల్ల ప్రజలపై రూ. 320 కోట్లకు పైగా భారం పడుతోందని పట్టణ పౌర సమాఖ్య ఆరోపించింది. గత ఐదు సంవత్సరాలలో 100% పన్ను భారం పెరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని వైసీపీ సర్కార్ ప్రవేశపెట్టిందని, పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్ను పెంచబోమని మాట ఇచ్చి, కూటమి ప్రభుత్వం తప్పిందని ఆరోపించారు. ఏపీలో మరోసారి గుట్టు చప్పుడు కాకుండా పన్ను పెంచారని, ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా పన్ను పెంపు రద్దు చేయాలని, ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం చట్టం, జీవో రద్దు చేయాలని, ఆస్తి పన్ను పెంపుపై రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని పట్టణ పౌర సమాఖ్య హెచ్చరించింది. 2025బి 26 సంవత్సరాలకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలలో ఆస్తి( ఇంటి) పన్నును గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం పెంచిందని, గత సంవత్స రంతో పోల్చితే 15%, 2020బి21సంవత్సరంతో పోలిస్తే 30% ఇంటి పన్ను పెరిగిందని పౌర సమాఖ్య కన్వీనర్ బాబురావు వివరించారు. దీనివలన 320 కోట్ల రూపాయల భారం గృహ యజమానులపై పడుతుందని, 2020వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాటి వైసిపి ప్రభుత్వం అద్దె విలువ ఆధారిత పన్ను విధానం స్థానంలో ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆరోపించారుప్రజలు వ్యతిరేకించినా చట్ట సవరణ చేసిందని, దానికనుగుణంగా జీవో 198 విడుదల చేసిందని ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచే విధంగా ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచుతూ వచ్చారని, దానిపై పౌర సంఘాలు ఎన్నో ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం లెక్క చేయలేదన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నులు పెంచబోమని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో పేర్కొన్నారని, 2024-25 సంవత్సరంలో కూడా పన్ను పెంపు కొనసాగిందని, 2024 ఏప్రిల్ నుండే పన్నులు పెరిగినందున, ఆ సంవత్సరం తగ్గించలేకపోయామని కూటమి ప్రజాప్రతినిధులు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం పన్నుల పెంపుదల ఉండదని ప్రజలందరూ భావించారని, కానీ 2025 బి26 ఆర్థిక సంవత్సరానికి గుట్టు చప్పుడు కాకుండా పన్నులు పెంచడం శోచనీయమన్నారు. ఆన్ లైన్ లో పన్ను పెంచుతూ డిమాండ్ రూపొందించారని కూటమి ప్రభుత్వం మాట తప్పిందని, ప్రజలకు నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు భారాలు మోయలేని స్థితిలో ఉన్నారని, భారాలు వేయబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ప్రకటించారు. కానీ దానికి భిన్నంగా ఒకేసారి 320 కోట్ల రూపాయల భారం వేయటం గర్హనీయమన్నారు. 2020-21 సంవత్సరంతో పోలిస్తే ఇప్పటికీ 100% పన్నులు పెరిగాయి. గతంలో ఐదు సంవత్సరాల కు ఒకసారి మాత్రమే పన్ను పెంపుదల ఉండేది. కానీ 5 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పన్నులు పెంచడం దుర్మార్గ మన్నారు. ప్రతి సంవత్సరం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ విలువల కొరకు భూముల విలువలను ప్రభుత్వం పెంచుతున్నది.



**తెలంగాణ దిశ:** సచివాలయంలో సోమవారం రాష్ట్ర క్రీడలు, సర్వీసుల శాఖ, పశుసంవర్ధక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరిని కలసి పుష్పగుచ్ఛం జ్ఞాపకం అందజేసి అభినందిస్తున్న క్రీడల శాఖ ప్రత్యేక కార్యదర్శి జయష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, వైస్ చైర్మన్ అండ్ ఎండి శ్రీమతి సోనీ బాలాదేవి తదితరులు.

# పోలవరం ముంపుపై అధ్యయనం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదీ జలాలపై అక్రమంగా నిర్మించతలపెట్టిన గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టును వెంటనే అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శుక్రవారం గోదావరి నదీ యాజమాన్యం బోర్డు (జిఆర్ఎంబి), పోలవరం ప్రాజెక్టు అథారిటీలకు తెలంగాణ నీటిపారు దల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్‌సి) జి.అనిల్ కుమార్ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఏకపక్షంగా ఏపి ప్రభుత్వం గో దావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిపా దించడం, ఇందుకు ప్రత్యేకంగా స్పెషల్ పర్పస్ వెహికిల్(ఎస్‌పివి)గా జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటుచేస్తూ.. ఈనెల 3వ తేదీన జరిగిన ఏపి మంత్రివర్గ సమావేశం లో నిర్ణయం తీసుకోవడం, ఈనెల 8వ తేదీన ఉత్తర్వులు(జి.వో.నెం.16) జారీచేయడాన్ని తెలంగాణ తీవ్రంగా ఆక్షేపించింది. గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014కు విరుద్ధమని, దీనిపై తెలంగాణ ప్రభుత్వం వ్యక్తపరుస్తున్న అభ్యంతరాలను ఏమాత్రం పట్టించుకోకుండా ఏపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆలేఖలో పేర్కొన్నారు. గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.80,112 కోట్లు అంచనాలతో 200 టిఎంసి గోదావరి నీటిని మళ్లించుకోవాలని ఏపి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని వివరించారు. పోలవరం ప్రా జెక్టు ముంపు ప్రభావంపై సంయుక్త సర్వే చేయాలని, ముంపు, బ్యాక్ వాటర్స్ ప్రభావంపై అధ్యయనం చేయాలని తెలంగాణ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు అథారిటీని కోరింది. గత ఏడాది వ రదల ప్రభావంతో ముంపునకు గురైన నేపథ్యం లో అధ్యయనం సమగ్రంగా జరగాలని తెలంగా ణ ఈఎన్సీ అనిల్ కుమార్ కోరారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ హైదరాబాద్‌లోని సెంట్రల్ వాటర్ కమిటీ కార్యాలయంలో భేటీ అయింది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రాజెక్టు అథారిటీ చైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ ఈఎన్సీ అనిల్, ఏపీకి చెందిన ఇద్దరు చీఫ్ ఇంజినీర్లు భేటీలో పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, అంచనా వ్యయం, నిధులు వం టి తదితర అంశాలపై సమావేశంలో చర్చించిన ట్లు సమాచారం.

# మాజీ సీఎం తగ్గేదేలే..!



**కడప,తెలంగాణ దిశ:** అంత రచ్చ అయింది. ఎస్పైతో మాటలు అనిపించుకోవాల్సి వచ్చింది. పోలీస్ అధికారుల సంఘంతో మాటలు పడాల్సి వ చ్చింది. అయినా.. మాజీ సీఎం తగ్గేదేలే అంటున్నారు. నాలుగో సింహాలను గిల్లడం ఆపట్లేదు. రాప్తాడు కామెంట్ల కలకలం కొనసాగుతుండగానే.. లేటెస్ట్‌గా కర్నూలు పార్టీ శ్రేణుల మీటింగ్‌తో మరోసారి కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. పోలీసులను కూటమి ప్రభుత్వం వాచ్‌మెన్ల కంటే ఘోరంగా వాడుకుంటోందని అన్నారు. జగన్ కావాలనే రచ్చ కంటిన్యూ చేస్తున్నారా? పోలీసులను అంటే ఏమొస్తుం ది? బట్టలూడదీస్తా, ఉద్యోగాలు తీసేస్తా.. అని బెదిరించాల్సిన అవసరంఏమొచ్చింది? సీఎంగా చేసిన నేత.. ఓ ఎస్పైని టార్గెట్ చేసి తన స్థాయిని తానే తగ్గించుకున్నారా? వాచ్‌మెన్లు అని ఆ మంటను అలానే రగిలిస్తున్నారా? ఇదంతా జగన్ కావాలనే చేస్తున్నారా? ఆయన మాటల వెనుక వ్యూహం దాగుందా? ఇలా రకరకాల చర్చ నడుస్తోంది. జగన్ హయాంలో ఐపీఎస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావును ఎంతగా వేధించారో అందరికీ తెలిసిందే. ఆనాటి చంద్రబాబు పాలనలో ఐబీ చీఫ్‌గా ఉన్నారనే కక్ష్యతో.. అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ.. ఆ ఐదేళ్లూ ఖాకీ యూనిఫాం వేసుకోనీయకుండా టార్చర్ చేశారు. జీతం కూడా రాకుండా కట్టడి చేశారు. కోర్టు తీర్పులనూ కేర్ చేయలేదు. ఏబీవీ మాత్రం తన పోరాటం ఆపలేదు. సుప్రీంకోర్టు చుట్టూ తిరిగి.. గౌరవంగా రిటైర్ అయ్యారు. జగన్ తీరుపై ఆనాడే డిపార్ట్‌మెంట్లో, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వచ్చిందిఅటు.. దుందుడుకు స్వభావం ఉన్న గోరంట్ల మాధవ్‌ను ఎంపీగా చేసి ఐదేళ్లూ ఆయనకు అండగా నిలిచారు. బూతు వీడియోలు వైరల్ అయినా పట్టించుకోలేదు. అటు, రఘురామ కస్టోడియల్ టార్చర్ ఎపిసోడ్‌లో సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌ను బాగా వాడేసుకున్నారని అంటారు. ముంబై హీరోయిన్‌ను వేధించిన కేసులో ముగ్గురు పోలీస్ అధికారులను బలిపశువులను చేశారని చెబుతారు. ఐపీఎస్ సీతారామాంజనేయరెడ్డి అయితే అప్పుడూ ఇప్పుడూ పూర్తిగా జగన్‌మనిషే అంటారు. డిపార్ట్‌మెంట్‌ను జగన్ వాడుకున్నట్టు మరె వరూ మిస్ యూజ్ చేయలేదని చెబుతుంటారు. అలాంటి జగనే.. ఇప్పుడు పోలీసుల బట్టలూడదీస్తా అని..వారిని వాచ్‌మెన్లుగా చూస్తు న్నారని అనడం విచిత్రంగా ఉందని టీడీపీ మండిప డుతోంది. ఖ4 సుపరిపాలన నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే.. పోలీసుల్లో అభద్రతా భావం తీసుకొచ్చేందుకే.. జగన్ ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అనుమానిస్తున్నారు తెలుగు తమ్ముళ్లు.

# వ్యక్తిగత జీవితాలకు భద్రత ఉందా..?



'ఇది నా వ్యక్తిగత వ్యవహారం.. ఇందులో జోక్యం చేసుకోవద్దు!' తరచూ ఈ మాట వింటుంటాం.. నిజానికి నేటి డిజిటల్, గ్లోబల్ ప్రపంచంలో ఆ మాటకు విలువ లేకుండా పోతోంది. ఎందుకంటే వ్యక్తిగత అభిరుచులు, ఆసక్తుల నుంచి సమస్త సమాచారం ప్రతి నిత్యం తస్కరణకు గురవుతూనే ఉంది! గోడలకు చెవులుంటాయనేది పాతసామెత.. కానీ, నేడు.. అంతటా చెవులు.. కళ్లు..విప్పార్చి, విశ్లేషించి.. జీవితాలను తల్లకిందులు చేసేందుకు తయ్యారుగా ఉంటున్న పరిస్థితి. స్మార్ట్ ఫోన్,ల్యాప్‌టాప్‌లలోఉన్న సమస్త సమాచారాన్ని సేకరించి బ్యాంకు ఖాతాలను కొల్లగొడుతున్న, వ్యక్తిగత జీవితా లను రోడ్డునపడేస్తున్న ఉదంతాలు కోకొల్లలు. అందుకనే సమాచార పరిరక్షణ ఇప్పుడొక సవాలుగా మారింది. ఏదో సందర్భంలో.. దేని కోసమో మనం ఇచ్చిన ఆధార్,పాన్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు తదితర వివరాలను దుర్వినియోగం చేస్తున్న తీరుకొన్ని యాప్స్‌లో ప్రత్యక్షమైన ఉదంతాలు తరచూ మనకు కనిపిస్తూనే ఉన్నాయి. ఇలాంటి మోసాలన్నింటిపై, ప్రజలకున్న హక్కులపై, ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిన కర్తవ్యాలపై అవగాహన కల్పించేందుకు ఉద్భవించిందే.. సైబర్ క్రైమ్, డేటా సిస్టమ్‌ల సమగ్రత, సైబర్ స్పేస్‌లో గోప్యత తదితర అంశాలపై ఈ కన్వెన్షన్‌చర్చించింది. 2007లో తొలిసారియూరోపియన్ డేటా ప్రొటక్షన్ డేగా జనవరి 28ని ప్రకటించారు. అమెరికాలోని హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ 2009లోనూ, ఆ తరువాత సెనెట్ 2010, 2011లోనూ జాతీయ డేటా గోప్యతా దినోత్సవాన్ని గుర్తించాయి. తదనంతరం ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవం అమలు చేయడం ప్రారంభమైంది.

**దుర్వినియోగం ఇలా..:** మనం ఇతరులతో చేసే చాటింగ్‌లు, వాయిస్, వీడియో మెసేజ్‌లతోపాటు పిచ్చాపాటిగా మాట్లాడినవి వినే సదుపాయం ఉంది. మన ఇష్టాయిష్టాలు తెలుసుకుని, వాటి ఆధారంగా డేటా రూపొందించి, క్షణాల్లో ఎవరెవరికో చేరిపోతోందని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. ఫోన్‌లు వినియోగించేటప్పుడు వాటి కళ్లు తెరిచి వుండే సాంకేతికత ఉందంటున్నారు.

వీటన్నింటి వల్ల తమ డేటా, బ్యాంకు ఇతర వివరాలు ఎలా లీకవుతున్నాయో తెలీక పెద్దలు, సామాజిక మాధ్యమాల్లో దుండగుల బారినపడి పిల్లలు తల్లడిల్లుతున్నారు.

**ఎదుర్కోవడం ఎలా?:** పౌరుల డేటా పరిరక్షణలోనూ, సామాజిక మాధ్యమాల దుష్ప్రభావాల నుంచి పిల్లలను పరిరక్షించుకోవడంలో, ప్రజలందరికీ అవగాహన కల్పించడంలో చాలా దేశాలు మనకంటే ముందున్నాయి. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాల్లో 137 దేశాలు చాలా కాలం క్రితమే డేటా పరిరక్షణ చట్టాలు తీసుకొచ్చాయి. అమెరికాలో 13 ఏళ్లలోపు పిల్లలు ఆన్‌లైన్‌ను వినియోగించడంపై కఠిన నిబంధనలున్నాయి. యూరప్‌లో 16ఏళ్ల లోపు పిల్లలకు తల్లిదండ్రుల అనుమతి అవసరం. సామాజిక మాధ్యమాల్లో 16 ఏళ్ల లోపు పిల్లల ప్రవేశంపై ఆస్ట్రేలియా ఇటీవలే పూర్తి నిషేధం విధించింది. సామాజిక మాధ్యమాలు పసివాళ్ల నుంచి పెద్దల వరకూ వాళ్ల మెదళ్లలో కులం, మతం, ప్రాంతం లాంటి అస్తిత్వ విషబీజాలు నాటి, అంతరాలను తీవ్రతరం చేస్తున్నాయి. అంతేకాకుండా హింస, అశ్లీలతను పెంచి పోషిస్తూ ఎందుకూ కొరగాకుండా చేస్తున్నాయి. వీటన్నింటికీ ప్రజాచైతన్యంతోనే అడ్డుకట్ట పడాలి. అంతర్జాతీయ సంస్థలు తమ ప్రయోజనాల కోసం డేటా చౌర్యా నికి పాల్పడుతున్నాయి. ఇలాంటి సమాచార గూఢచర్యంలో బందీ కాకూడదనిచైనాగూగుల్, మేటా,వాట్సాప్ వంటి వేదికలకు తన దేశంలో అవకాశం ఇవ్వకుండా, సొంత నెట్‌వర్క్‌లను వినియోగిస్తోంది. బాలబాలికలు ఉపయోగించే మొబైళ్లలో హింస, నేరప్రవృత్తి, లైంగిక ప్రేరేపణ పెంచే సైట్లపైన, సమాచారంపైన గట్టి నియంత్రణను అమలు చేస్తోంది.

**మనదేశంలో..:**మనం డిజిటల్ యుగంలోకి ప్రవేశించి, మూడు దశాబ్దాలు దాటింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ–2000 చట్టం వచ్చినా పౌర సమాచారం గోప్యతకు సంబంధించి పెద్దగా ఉపయోగపడింది లేదు. పౌరుల వేలిముద్రలు, బ్యాంకు ఖాతాలు సహా వివరాలన్నింటినీ సేకరించే ఆధార్ వ్యవస్థ తీసుకొచ్చిన తరువాత కూడా డేటా పరిరక్షణకు అవసరమైన చట్టాన్ని కేంద్రం తీసుకురాలేదు.

నిపుణుల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో 2012లో జస్టిస్ ఎపి షా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ నివేదిక ఇచ్చినా.. ప్రభుత్వాలు అలవికాని తాత్సారం చేశాయి.

**జీవించే హక్కులో అంతర్భాగం : సుప్రీం**

తగిన చట్టాలు లేకుండా ఆధార్ కోసం వ్యక్తిగత వివరాలు సేకరించడం పైజస్టిస్ పుట్టస్వామి 2017లోసుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం 'వ్యక్తిగత గోప్యత హక్కు పౌరుల జీవించే హక్కులో అంతర్భాగం, అందుకనుగుణంగా చట్టం ఉండి తీరాలి' అని తీర్పునిచ్చింది. ఈ తీర్పు ద్వారా వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుగా తొలిసారి ప్రకటించింది.

**ఆంధ్రప్రదేశ్‌లో..:**150 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు కంపెనీతో ఒప్పందం చేసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.డేటా రక్షణ చట్టం లేకుండా ఈ ఒప్పందం చేసుకోవడం ప్రాథమిక హక్కులకు భంగకరం. సర్టిఫికెట్ల కోసం అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్లు దుర్వినియోగం చేయరన్న చట్టబద్ధ హామీ ఏమీ లేదు. రాజకీయ, వ్యాపార ప్రయోజనాల కోసం డేటా దుర్వినియోగం అయ్యే అవకాశముంది. మీ సేవ, సచివాలయ వ్యవస్థలను వినియోగించకుండా,సచివాలయ సిబ్బందిని కుదించేందుకు ఈ తరహా నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలున్నాయి.

**వ్యక్తిగతంగా ఏం చేయాలి?:** అనుమానాస్పద యాప్స్, సాఫ్ట్‌వేర్లు డౌన్‌లోడ్ చేయకూడదు. బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించాలి. క్యాపిటల్,స్మాల్ లెటర్లు, స్పెషల్ క్యారెక్టర్లు,అంకెలు అన్నీ ఉండేలా చూసుకోవాలి. ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు ప్రముఖ సైట్లలోనే కొనుగోలు చేయడం ఉత్తమం. కొనుగోలు చేసేటప్పుడు క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డు వినియోగిస్తాం. కాబట్టి జాగ్రత్తలు అవసరం.

యాంటీ వైరస్‌కు సంబంధించిన సాఫ్ట్‌వేర్ అదనపు భద్రత కల్పిస్తుంది కాబట్టి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలి. దీనిపై అవగాహన పెంచుకోవాలి.– ఒకరి వ్యక్తిగత డివైస్‌లోకి అనుమతి లేకుండా వేరేవారు ప్రవేశించకుండా చూసేదే ఫైర్ వాల్. ఇది సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తుంది. అందువల్ల ఫైర్ వాల్ ముఖ్యం.

కమిటీలు.. ముసాయిదా బిల్లులు..: సుప్రీం తీర్పు అనంతరం జస్టిస్ విఎన్ శ్రీకృష్ణ నాయకత్వంలో కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ అన్ని వర్గాల ప్రజలతో, నిపుణులతో మాట్లాడి ముసాయిదా బిల్లును సమర్పించింది. మార్పులు చేర్పులతో 2019లో ఆ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. దీనిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఏర్పాటైంది. మరో రెండేళ్లకు జెపిసి నివేదిక సమర్పించగా, 2021లో కొత్త బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.

దానిపైనా అనేక అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. 2022 ఆగస్టులో ఆ బిల్లును ఉపసంహరించుకున్నా రు. తరువాత మరో ముసాయిదా బిల్లును 2022 నవంబర్‌లో ప్రజల పరిశీలనకు విడుదల చేశారు. ఆ బిల్లుపై వ్యక్తమైన అభిప్రాయాలేమిటో, ప్రభుత్వం వేటిని పరిగణనలోకి తీసుకుంటుంది లాంటి వివరాలేవీ కేంద్ర ప్రభుత్వం వెల్లడించలేదు. 2023 ఆగస్టులో డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డిపిడిపి) చట్టాన్ని కేంద్రం ఆమోదింపజేసుకుంది. దాని అమలుకు సంబంధించిన నిబంధనల రూపకల్పనకు ఇంతకాలం పట్టింది. ఈ నెల 3న డిపిడిపి చట్టం ముసాయిదాను సరికొత్తగా విడుదల చేసింది. ఇందులోని నిబంధనలపై అభ్యంతరాలను, సూచనలను వచ్చే నెల 18లోగా తెలియజేయాలని కోరింది.

ఇందులో ఏమున్నాయి?: ముసాయిదాలో ఉన్న కొన్ని అంశాలను స్వాగతిస్తుండగా.. మరికొన్ని అంశాలపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. 2023 చట్టంలోని సెక్షన్ 36 ప్రకారం ప్రభుత్వం వ్యక్తిగత సమాచారాన్ని కోరవచ్చు. ఇప్పుడు తాజాగా రూల్ 22కు మరింత పదునుపెట్టింది. దీని ప్రకారం వ్యక్తుల అనుమతి పొందకుండానే కంపెనీల నుంచి ఆ వ్యక్తికి సంబంధించిన కీలకమైన సమాచారాన్ని కోరే హక్కు కేంద్ర ప్రభుత్వానికి దాఖలు పడుతుంది. దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రతా ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం వ్యక్తిగత సమాచారం సేకరించవచ్చు. ప్రభుత్వం ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించవచ్చు. అందుకోసం ప్రభుత్వం నియమించిన అధికారులు ఎలాంటి అభ్యర్థనలు, లిఖితపూర్వక విజ్ఞాపనలు ఇవ్వాల్సిన అవసరం లేదు. రూల్ 22 ప్రకారం ఏదైనా సమాచారం దేశ భద్రత, సార్వభౌమత్వానికి భంగకరమని ప్రభుత్వం భావిస్తే దానిని ప్రభుత్వం బయటపెట్టాల్సిన అవసరం లేదు. దీనిని ప్రభుత్వాలు కక్షసాధింపునకు, ప్రత్యర్థులపై అక్రమ కేసుల బనాయింపునకు ఉపయోగించవచ్చుననే ఆందోళన వ్యక్తమవుతోంది. బీమా కొరెగావ్ కేసుల విషయంలో ఇలాంటి పరిస్థితే ఏర్పడిందనే విమర్శలు వెల్లువెత్తాయి. ఏదైనా సమాచారాన్ని కోరాల్సిన అవసరం ప్రభుత్వానికి వుందా? లేదా? అలా కోరడం చట్టబద్ధమేనా? అని పరిశీలించే యంత్రాంగం ఏదీ ఉండదు. ప్రభుత్వం ఏదైనా సమాచారం కోరినప్పుడు దానిని సవాలు చేసేందుకు వ్యవస్థ అంటూ ఏదీ ఉండదు. ఈ నిబంధనల వల్ల ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. అవసరానికి మించిన సమాచారం సేకరించవచ్చు.

ఏవైనా సంస్థల అజాగ్రత్త వల్ల వినియోగదారుల డేటా లీకైతే.. డేటా సేకరిస్తున్న విధానాలను సవాలు చేయడానికి, వివరణ కోరడానికి అవకాశం ఉంది. నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు ప్రభుత్వం డేటా పరిరక్షణ బోర్డు (డిపిబి) ఏర్పాటు చేస్తుంది. ప్రతి సంస్థ తమ ఖాతాదార్ల గోప్యత దెబ్బతినకుండా చూసేందుకు, వినియోగదారుల నుంచి అవసరమైన అనుమతులు పొందేందుకు డేటా పరిరక్షణ ప్రత్యేక అధికారిని నియమించాలి. నిఘా పెట్టాలి. డేటా లీక్‌ను అరికట్టడంలో విఫలమైతే ఆ సంస్థకు రూ.250 కోట్ల వరకూ జరిమానా విధిస్తారు. 18 ఏళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు తెరవడానికి తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి. డేటా రక్షణ చర్యలకు కట్టుబడి ఉన్నంత వరకూ విద్యాసంస్థలు, క్లినికల్, మానసిక ఆరోగ్య సంస్థలు, అనుబంధ ఆరోగ్య సంరక్షణ సంస్థలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు తల్లిదండ్రుల సమ్మతిని ధ్రువీకరించాల్సిన అవసరం లేదు.

## మహిళ సాధికారత ప్రతిఒక్కరి బాధ్యత




**కమాన్ పూర్,తెలంగాణ దిశ:**పాలకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ ఆధ్యర్యంలో జిల్లా మహిళ సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయాఅరుణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ శక్తి పథకం మహిళల సాధికారత కోసమని గ్రామంలోని వివో సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

బాలికల రక్షణ,విద్య,లింగ నిర్ధారణను నివారించేందుకే 'బేటీ బచావో.. బేటీ పడావో' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్స్, మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మొదలైన అంశాలను గురించి అవగాహన కల్పించారు.

## విశాఖలో ఐటీ టవర్..!

**విశాఖపట్టణం,,తెలంగాణ దిశ:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖ ను ఐటీకి కేంద్రంగా మార్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ నగరం నుంచి ఐటీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని భావిస్తున్నారు. అద్భుతమైన ప్రకృతి సౌందర్యాలతో పాటు భారీగా ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటంతో ఈ ప్రాంతాన్ని ఏపీ ఐటీ కారిడార్ గా మార్చాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలతో పోలిస్తే.. విశాఖలో వాతావరణం కూడా బాగుండడం కలిసొచ్చే అంశం. కాగా.. అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులకు అనువైనం ప్రదేశంగా విశాఖను చూపిస్తోంది కూటమి ప్రభుత్వం. అందుకు తగ్గట్టుగానే ఐటీ కోసం సరికొత్తగా ఐకానిక్ భవనాన్ని సిద్ధం చేస్తోంది.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ లో ఐటీ సంస్థల కోసం హైటెక్ హంగులతో సైబర్ టవర్స్ ను నిర్మించించారు. హైదరాబాద్ చరిత్రలో సైబర్ టవర్స్ ఓ ప్రత్యేక అధ్యయంగా నిలిచిపోతుంది. నగరానికి వచ్చే ఐటీ సంస్థలకు, పూర్తి ఐటీ పరిశ్రమకు గుర్తుగా ఆ భవనం నిలిచిపోయిందంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు సరిగా అలాంటి ఐకానిక్ బిల్డింగ్ నే ఏపీలోని విశాఖలో నిర్మిస్తున్నారు.దావోస్ పర్యటనలో డేటా సెంటర్, గ్లోబల్ బిజినెస్ సెంటర్, ఏఐ అభివృద్ధి కేంద్రం, గ్లోబల్ క్యాపబుల్ సెంటర్ వంటివి ఏర్పాటు చేయాలంటూ ఆయా సంస్థలతో చర్చలు జరిపారు. ఆ సంస్థలు రాష్ట్రంలో ఉన్న వసతులు, విస్తరణ అవకాశాల్ని పరిశీలించడంతో పాటు.. ప్రభుత్వం అందించే సదుపాయాలను పరిగణలోకి తీసుకొని పెట్టుబడులు పెడతాయి. అందుకే.. అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించేందుకు.. వారికి కావాల్సిన వసతుల్ని సమకూర్చేందుకు.. విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ ఓ ఐకానిక్ భవనాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ భవనం పనులు దాదాపు పూర్తిగాక.. సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. దావోస్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్.. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని పలు కంపెనీలను కోరారు. డేటా సెంటర్, గ్లోబల్ బిజినెస్ సెంటర్, ఏఐ డెవలప్‌మెంట్ సెంటర్, చిప్ తయారీ కేంద్రం, గ్లోబల్ కేపబులిటీ సెంటర్ వంటివి ఏర్పాటు చేయాలని సంబంధిత సంస్థలతో చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలోనే ఆయా సంస్థలు ఏపీకి వస్తే.. ఆ సంస్థలు ఏర్పాటు చేసేందుకు కావాల్సిన మౌలిక వసతులను సిద్ధం చేయాల్సి ఉండటంతో అందుకు ఏపీ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. విశాఖ నగరం మధ్యలో సిరిపురం వద్ద షిప్ ఆకారంలో 11 ఫ్లోర్లలో ఈ బిల్డింగ్‌ను నిర్మించారు. మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సదుపాయం ఈ బిల్డింగ్‌లో ఉంది. 6ఫ్లోర్లలోని 1.65 లక్షల స్క్వైర్ ఫీట్లను ఆఫీస్ స్పేస్‌కు ఉపయోగించనున్నారు. మరో 5 ఫ్లోర్లలోని 1.90 లక్షల స్క్రైర్ ఫీట్ల స్థలాన్ని పార్కింగ్‌కు వాడుకోనున్నారు. అత్యాధునిక సౌకర్యాలు, పార్కింగ్ వసతులతో అందుబాటులోకి తెచ్చిన ఈ భవనాన్ని గాలి, వెలుతురు వచ్చేలా అద్భుతంగా కనిపించేందుకు అద్దాలతో నిర్మించారు. 1.72 ఎకరాల్లో నిర్మించిన ఈ బిల్డింగ్‌కు రూ.87.50 కోట్లు ఖర్చు చేశారు. 5 అంతస్తుల పార్కింగ్‌లో 430 కార్లు, 400 బైక్‌లు పార్క్ చేసే సౌకర్యం ఉంది.ఇక ఈ బిల్డింగ్ అధికారంలోకి వస్తే గ్లోబల్ కేపబులిటీ సెంటర్, డేటా ఇంక్యుబేషన్ సెంటర్లకు వీలుగా విశాలమైన ప్రాంగణాలు ఉన్నాయి. ఈ బిల్డింగ్ మొత్తాన్నీ జీసీసీలకు, మల్టీ నేషనల్ సంస్థలకు కేటాయించాలనే ఆలోచనలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. వెంటనే కార్యకలాపాలు



ప్రారంభించి.. యువతకు ఉపాధి కల్పించే పేరు ఉన్న సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం ఎదురుచూస్తోంది. విశాఖ నగరం మధ్యలో ఈ బిల్డింగ్ ఉండటంతో ప్రముఖ సంస్థలు వస్తే ఒక బ్రాండింగ్ ఏర్పడుతుందని అధికారులు భావిస్తున్నారు. సీఎం చంద్రబాబు దావోస్‌లో పర్యటన ముగియడంతో.. దీనిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.సువిశాలమైన ఆఫీస్ స్పేస్ తో పాటు ఏకంగా ఐదు అంతస్తుల్లో కార్ల పార్కింగ్ సౌకర్యంతో ఈ భవనం సిద్ధమవుతోంది. నగరం నడిబొడ్డున నిర్మిస్తున్న ఈ ఐకానిక్ బిల్లింగ్ ను పదకొండు అంతస్తులుగా డిజైన్ చేయగా.. అందులో మొదటి 5 అంతస్తుల్లోని 1.90 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని కేవలం పార్కింగ్ కోసమే కేటాయించారు. మిగతా ఆరు అంతస్తుల్లోని 1.65 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని ఆఫీస్ స్పేస్ గా అందుబాటులోకి తీసుకురానున్నారు.

# ఆర్థిక నష్టం, నిరాశ్రయ కుటుంబాల భావోద్వేగం

కాలిఫోర్నియా గాలిలో బలంగా వ్యాపిస్తోన్న ఘాటైన కవురు వాసన. అంతులేని కార్చిచ్చుల వల్ల పెరుగుతున్న ఆందోళన కేవలం క్షణికమైన విపత్తు కాదు. భవిష్యత్‌ను కలవరపెట్టే అంశం. కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో ప్రకృతి దృశ్యం మండుతున్న నారింజ, బూడిద రంగులతో కూడిన భయంకరమైన వస్త్రం కప్పినట్లుగా కనిపిస్తోంది. ఇళ్లు పొగమంచు శిథిలాలుగా మారాయి. పర్యావరణం నాశనమైంది. ఆర్థిక నష్టం, నిరాశ్రయ కుటుంబాల భావోద్వేగం వారి జీవితాలను మార్చలేనంతగా కమ్మేసింది. గత కొన్ని దశాబ్దాలుగా కార్చిచ్చులు, భూకంపాలు వంటి విపత్తులకు మానవులు కూడా సమాన బాధ్యులే. లాస్ ఏంజెల్స్‌లో రగిలిన కార్చిచ్చు.. చెట్టు పుట్టను కబళించడమే కాదు, ఈ ప్రాంతంలోని అత్యంత ఖరీదైన ఇళ్లను బూడిద కుప్పలుగా మార్చింది. 16 మంది మృతి చెందగా, 70వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ కార్చిచ్చు మానవ ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని, వ్యాధి నిరోధక శక్తిపై దాడి చేయడమే కాకుండా శ్వాస సంబంధ వ్యాధులను, ఇన్ఫెక్షన్లను వ్యాప్తి చేస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో సంభవించిన కార్చిచ్చు ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. శాస్త్రవేత్తలను సైతం నిర్ఘాంతపరుస్తోంది. మంటలు ఇంత వేగంగా వ్యాపించడం మునుపెన్నడూ చూడలేదని, వాతావరణ పరిస్థితులే దీనికి కారణమని అగ్నిమాపకాధికారులు చెబుతున్నారు. మానవ తప్పిదాల వల్ల ముమ్ముందు ఇలాంటి విపత్తుల ముప్పు మరింత పెరుగుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'ఈకార్చిచ్చు ఒక్క అమెరికాకే పరిమితమైంది కాదు. నేడు ప్రపంచమంతా ఈ ముప్పు ముంగిట వుంది' అని తేల్చి చెబుతున్నారు. భారత్‌లోనూ కార్చిచ్చుల బెడద క్రమంగా పెరుగుతోంది. హిమాలయాల జీవవైవిధ్యానికి అడవీ మంటలు ముప్పుగా పరిణమిస్తాయని ఆందోళన చెందుతోంది. ఉత్తర భారతంలోని అడవుల్లో ఇటీవల పెరుగుతున్న అగ్నిప్రమాదాలే దీనికి కారణం. 36 శాతం మేరకు అడవులు దావాలనాల బారిన పడుతున్నాయి. చిత్తడి ప్రాంతాల్లోనూ వాటి విజృంభణ సర్వసాధారణమైంది.

ఈ ఏడాది తొలిరోజునే కులులోని తాండి గ్రామాన్ని భీకర అగ్నిప్రమాదం బూడిద కుప్పగా మార్చింది. ఈ దృశ్యానికి చలించిన సిమ్లాకు చెందిన యువ రచయిత సౌరభ్ చౌహాన్.. 'నిశ్శబ్దం తన గీతాన్ని అల్లిన కొండల దగ్గర/ క్రూరమైన మంట మసకబారింది/ శీతాకాలపు పట్టులో,అక్కడ మంచు పట్టుకుంటుంది/ కలలుకాలిపోయాయి, హృదయాలు చల్లగా మారాయి/ అగ్ని గర్జించింది, దాని నాలుక దయలేనిది/ ఏఆశను వదలని మృగం/ ఇళ్లు కూలిపోయాయి, రాయి నుండి ధూళి వరకు/ మండుతున్న గాలులకు జ్ఞాపకాలు కోల్పోయాయి' అంటాడు భావోద్వేగంతో… ముఖ్యంగా పర్యావరణ మార్పుల వల్ల సంభవించే వేడి, పొడి వాతావరణ పరిస్థితులే కార్చిచ్చు వేగంగా వ్యాప్తి చెందడానికి కారణమౌతుంది. దీనివల్ల ఆ ప్రాంత జీవవైవిధ్యం దెబ్బతింటోంది. మొక్కలతోపాటు జంతుజాలానికి, సూక్ష్మజీవులు,క్రిమికీటకాలు, ఉభయచరాలు, సరీసృప జాతుల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. గడ్డి, ఇతర మొక్క జాతులు కాలిపోతున్నాయి. మరోవైపు మనుషుల ఆరోగ్యంపైనా కార్చిచ్చు తీవ్ర ప్రభావం చూపుతోంది. దట్టమైన పొగ అస్థిరమైన కర్బన సమ్మేళనాలు, ఓజోన్, విష వాయువులు, సూక్ష్మజీవులు కలిసి వుంటాయి. ఇవి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో పాటు ఆస్తమాను కలిగించవచ్చని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. పొడినేలల్లో ఉండే కోక్సిడియోయిడ్స్ ఇమ్మిటిస్, కోక్సిడియోయిడ్స్ పోసాడాసి వంటి బ్యాక్టీరియా దుమ్ము,పొగతో మనుషుల్లోకి చొరబడతాయి. ఇవిజ్వరం,ఫ్లూ, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కలిగిస్తాయని కాలిఫోర్నియాలో వైల్డ్‌ల్యాండ్ అగ్నిమాపక సిబ్బందిపై జరిపిన ఓ అధ్యయనం వెల్లడించింది.

ఈ కార్చిచ్చులను నిలువరించాలంటే పర్యావరణ మార్పులకు కారణమౌతోన్న శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలి. వాతావరణ మార్పులను నిలువరించేందుకు, పర్యావరణాన్ని సంరక్షించేందుకు ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా కృషిచేయాలి. కార్చిచ్చుల వల్ల నాశనమైన అడవులను పునరుద్ధరించడంపై దృష్టి సారించాలి.




# సమాఖ్య స్ఫూర్తికి పట్టం!

తమిళనాడు గవర్నర్ ఆ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాల్ని చట్ట వ్యతిరేకమంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చారిత్రాత్మకం. ఆయన తొక్కిపెట్టిన పది బిల్లులను ఆమోదించినట్టుగానే భావిస్తూ తీర్పునివ్వడం సరైన చర్య. ముందు ముందు అలా తొక్కిపెట్టే అవకాశాల్ని తగ్గిస్తూ గవర్నర్ విధులకు అవసరమైన పరిమితుల్ని విధించడం కూడా మంచిదే. గవర్నర్ స్థానానికి పెద్దరికం కట్టబెడుతూ, రాజ్యాంగం అస్పష్టంగా వదిలివేసిన లక్ష్మణ రేఖల్ని నేడు న్యాయస్థానం దిద్ది బాగా కనబడేట్టు చేయాల్సి రావడం రాజకీయాల పుణ్యమే. మనది పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ.

ప్రజలెన్నుకున్న ప్రతినిధుల ద్వారా సాగే ప్రజాపాలన. వారి అభీష్టం మేరకు, వారు చేసే చట్టాలు అమల్లోకి రావాలి. రాష్ట్రమైనా, కేంద్రమైనా ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకున్న ప్రతినిధుల ద్వారా వ్యక్తమయ్యే అంగీకారానిదే పై చేయి కావాలి. ఇక్కడ రాష్ట్రపతి, గవర్నర్లది కేవలం నామమాత్రపు పాత్ర. గౌరవం కోసం, అత్యవసరపు పరిస్థితుల్లో కొంత క్రియాశీలం కావడం కోసం సృష్టించుకున్న పాత్ర తప్పించి, రోజువారీ వ్యవహారాల్లో అంటీముట్టనట్టు ఉండాల్సిన పాత్ర.

అయితే దానికి రాజకీయ వాసనల్ని అంటగట్టే ప్రయత్నాలతోనే చిక్కులొస్తున్నాయి. కేంద్రంలో అధికారం ఉన్న పార్టీ,రాష్ట్రానికి గవర్నర్లను నియమిస్తుంది. ఆ పార్టీ ఇష్టం పైనే ఆయన ఎంతకాలం పదవిలో ఉంటారో నిర్ణయింపబడుతుంది. రాష్ట్రంలో విపక్షం అధికారంలో ఉన్నప్పుడు,ఆప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్రంలోని ప్రభుత్వం వ్యవహరించాలని భావించినప్పుడు ఆ పని గవర్నర్ ద్వారా చెయ్యడానికి పూనుకుంటుంది. అలాంటి స్థితిలో కొంతమంది అత్యుత్సాహపు గవర్నర్లు ఇంకొంచెం ముందుకుపోయి తమ బాధ్యతలు అతిక్రమిస్తారు. రాజ్యాంగం స్పష్టపరచని పరిమితుల్ని దాటి కేంద్రం పట్ల విధేయతను చాటుకుంటారు తప్ప రాజ్యాంగ స్ఫూర్తి ఏమిటన్నది పట్టించుకోరు. తమిళనాడు గవర్నర్ చేసింది ఇదే. అక్కడి శాసన సభ ఆమోదించి పంపిన బిల్లుల్ని అవుననకా, కాదనకా ఏళ్ళకు ఏళ్లుగా తొక్కిపట్టారు. అయితే అవుననాలి లేదా కాదని శాసన సభకు తిప్పి పంపితే, తిరిగి వారు మళ్లీ పంపితే తప్పనిసరిగా ఆమోదించాలి.




లేదంటే రాష్ట్రపతికి ముందే నివేదించాలి. అయితే వీటికి కాల వ్యవధి నిర్ణయించక పోవడం వల్ల, దాన్ని అలుసుగా తీసుకుని గవర్నర్ పది బిల్లుల్ని తొక్కిపట్టారు. పైగా అవి శాసనసభ రెండోసారి కూడా ఆమోదించి పంపినవి. ఇలా రెండు రకాలుగా ఆయన తన పెద్దరికపు పాత్రను అతిక్రమించారు. ఇప్పుడు సుప్రీం ఆ తప్పుని ఎత్తి చూపడమే కాకుండా దిద్దింది. ఆ బిల్లుల్ని ఆమోదించినట్లు భావించాలని ప్రకటించింది. ఇకపై గవర్నర్లు బిల్లులపై తీసుకొనే నిర్ణయాలకు వ్యవధి నిర్ణయించింది. వ్యవధి దాటితే ఆమోదం పొందినట్లుగా తీర్పునిచ్చింది. ఇది సమాఖ్య స్ఫూర్తి, ప్రజాస్వామిక వ్యవస్థను బలపర్చడమే కాకుండా రాజ్యాంగ వ్యవస్థల బాధ్యతల్ని గుర్తు చేసే మంచి తీర్పు.


# సజ్జల స్థానంలో సతీష్ రెడ్డి..?

గుంటూరు: వైసీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి శకం ముగిసిందా..? అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఒకవైపు పార్టీలో మరోవైపు ప్రభుత్వంలో సజ్జల కీలకంగా వ్యవహరించారు. జగన్ కంటే కూడా పార్టీ నేతలు ఆయనకే ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయాలను కూడా సజ్జల రామకృష్ణారెడ్డి సాధించిన సందర్భాలు ఉన్నాయి. కీలక నాయకులను పార్టీకి దూరం చేసిన వారిలో సజ్జల ముందు వరుసలో ఉంటారు.వైసీపీలో అత్యంత కీలక నేతగా చెప్పే విజయసాయిరెడ్డి రాజకీయాల నుంచి తప్పుకోవడానికి రామకృష్ణారెడ్డి కారణమనే అభిప్రాయం కూడా జనాల్లో ఉంది. అయితే ఇప్పుడు జగన్ పార్టీని దృష్టిలోపెట్టుకుని రామకృష్ణారెడ్డిని పార్టీకి దూరంగా ఉంచాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొంతమంది కీలక నేతల ఫిర్యాదులు కూడా జగన్ వద్దకు రావడంతో అనవసరంగా రిస్క్ చేయవద్దని, ఇప్పటివరకు జరిగిన నష్టం చాలని జగన్ భావిస్తున్నట్లు రాజకీయ వర్గాలు అంటున్నాయి. ప్రభుత్వంలో ఉన్న సమయంలో కూడా ఆయనపై జగన్ కు ఎన్నో ఫిర్యాదులు అందాయి.పార్టీ నేతలు అందరూ తన మాటే వినాలి అనే పట్టుదలలో కూడా సజ్జల ఉండేవారు. పలు శాఖల సమీక్ష సమావేశాలు కూడా ఆయన నిర్వహించడం పట్ల పార్టీకీలక నేతల్లో ఆగ్రహం వ్యక్తం అయింది. ఇక వైసిపి నుంచి కొంత మంది నాయకులు బయటికి వెళ్లిపోవడానికి కూడా ఆయనే కారణమనే భావన సైతం ఉంది.. అయితే ఇప్పుడు పార్టీని ప్రక్షాళన చేయాలని భావిస్తున్న జగన్.. సజ్జల విషయంలో కాస్త కఠినంగానే వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం రామకృష్ణారెడ్డి వైసీపీలో సమన్వయ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.ఆ బాధ్యతలనుంచి ఆయనను పక్కన పెట్టేందుకు జగన్ సిద్ధమయ్యారు. అలాగే సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవ్ రెడ్డి కూడా పార్టీలో సోషల్ మీడియా వ్యవహారాలను చూస్తున్నారు. ఆయన కారణంగా కూడా పార్టీలో ఎక్కువ నష్టమే జరిగింది అనే భావన ఉంది. దీనితో తండ్రీ కొడుకులను పక్కన పెట్టేందుకు జగన్ రెడీ అయిపోయారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. సమన్వయ బాధ్యతలను పులివెందుల నియోజకవర్గానికి చెందిన సతీష్ రెడ్డికి అప్పగించాలని జగన్ భావిస్తున్నట్లు వైసీపీలో ప్రచారం మొదలైంది.ఆయనకు సౌమ్యుడుగా గుర్తింపు ఉంది. ప్రస్తుతం పులివెందుల నియోజకవర్గం బాధ్యతలను ఆయనే చూస్తున్నారు. గతంలో టిడిపిలో ఉన్న సతీష్ రెడ్డి.. జగన్ పై పోటీ కూడా చేశారు. 2019లో టిడిపి ఓటమి తర్వాత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సతీష్ రెడ్డి పార్టీ మారారు. జగన్ కూడా అప్పటినుంచి సతీష్ రెడ్డికి అత్యంత ప్రాధాన్యతిస్తూ వచ్చారు.. ఇక పార్టీకి విధేయుడుగా ఆయనకు పులివెందుల నియోజకవర్గంలో పేరు ఉంది. దీంతో పులివెందుల నియోజకవర్గానికి ఆయనను పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సమన్వయ బాధ్యతలను అప్పగించాలని జగన్ నిర్ణయించారు.పార్టీ కీలక నేతలతో కూడా ఆయనకు మంచి సంబంధాలు ఉండటంతో ఇది భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని కూడా జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అలాగే పార్టీకి దూరంగా ఉన్న నేతలను కూడా దగ్గర చేయగలిగే సామర్థ్యం సతీష్ రెడ్డి ఉందని జగన్ బలంగా నమ్ముతున్నారట. అందుకే ఆయనకు సమన్వయ బాధ్యతలను అప్పగించి పార్టీని గాడిలో పెట్టాలని పార్టీ అధిష్టానం భావిస్తుంది.వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి పెద్దగా మీడియా ముందుకు రావడం లేదు. అందుకే సతీష్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించాలని జగన్ పట్టదలగా ఉన్నారట. వైసీపీ అధికారం కోల్పోయిన సరే సతీష్ రెడ్డి మీడియాలో కనబడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఆయన దూకుడుగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. దానికి తోడు ఆయనపై ఎటువంటి కేసులు లేవు.

# ఈ ఇద్దరికీ జేజేలు..!

సాంకేతికతను అందిపుచ్చుకుని మనిషి ఎంతో అభివృద్ధి చెందుతున్నాడు. రాకెట్లు, మెరైన్లు, అంతరిక్ష ప్రయోగాలను దాటి ఆర్టిఫిషియల్ ఇంటిల్‌జెన్స్ (ఏఐ) రాక ఎన్నో అద్భుతాలకు కేంద్రంగా మారింది. అయితే ఆ అభివృద్ధి మానవ వినాశనం కోరితే.. ముఖ్యంగా ఒక జాతి మరో జాతిని నాశనం చేసే ఆయుధంగా మారితే.. ఉపేక్షించే వీలు లేదు. అది ఎంత శక్తిమంతమైనా, దాని రూపకర్తలు ఎంతటి మేధావులైనా ఆ విధానాలను ఖండించాల్సిందే.. ఆఆలోచనలని తిప్పికొట్టాల్సిందే. మైక్రోసాఫ్ట్ సంస్థ ఇజ్రాయిల్ మిలిటరీకీ ఏఐ టెక్నాలజీ విక్రయానికి పూనుకుంది. ఈ చర్యకి వ్యతిరేకంగా వార్షికోత్సవ సభలో ఇద్దరు మహిళా ఉద్యోగులు ఇబ్తిహాల్ అబౌసాద్, వానియా అగర్వాల్ నిరసనలు తెలిపారు. తమవాణిని చాలా బలంగా వినిపించారు. 'మీ చేతులకు రక్తం అంటుకుంది.. షేమ్ ఆన్ యు' అంటూ సంస్థ ఉద్యోగి ఇబ్తిహాల్ అబౌసాద్ బిగ్గరగా అరుస్తూ సంస్థ మాజీ సిఇఓ స్టీవ్ బామర్ ప్రసంగానికి అడ్డుప డ్డారు. ఆమె ఆక్రోశిస్తున్నప్పు డు బహుశా అక్కడున్న వారందరికీ, ఆ వీడియో చూస్తున్న ప్రపంచ జనాభాకి పాలస్తీనీయులకు జరిగి న అన్యాయం క్షణకాలమైనా కళ్లముందు మెదిలేవుంటుంది.

ఒప్పందాన్ని వ్యతిరేకించడంతోనే అబౌసాద్ సరిపెట్టలేదు. 'ఒకపక్క గాజాలో మరణ మృదంగం వినిపిస్తుంటే, అందుకు ఇజ్రాయిల్ మిలటరీకి సాయం చేసిన మైక్రోసాఫ్ట్ సంస్థ సిగ్గుపడాలి' అని నినదించారు. 'మారణహోమంకోసం ఏఐని ఉపయోగించడం ఆపండి' అనిబిగ్గరగా కేకలు వేశారు. ఆతరువాత మరో ఉద్యోగి వాని యా అగర్వాల్ కూడా బిల్‌గేట్స్, సత్య నాదెళ్ల, స్టీవ్ బామర్ ఒకే వేదికపై ఆసీనులై సంస్థ సాధించిన విజయాలు ఏకరువు పెడుతున్న వేళ తనగళాన్ని విప్పారు. సంస్థ లక్ష్యంపైనే ఆమెవిమర్శానాస్త్రాలు సంధించారు. 'మానవులు అభివృద్ధి చెందేలా వారికి అధికారాలు కల్పించడం' సంస్థ లక్ష్యంగా ఉంది. దీనిపైనే ఆమె ప్రశ్నించారు. 'ఏ వ్యక్తులకు మీరు అధికారం ఇస్తున్నారు? వర్ణ వివక్షను అమలు చేసే పాలనలను మన సంస్థ స్వాగతిస్తుందా? యుద్ధ నేరాలు, మారణహో మం ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి మద్దతు ఇస్తుందా? మైక్రోసాఫ్ట్ సంస్థ రానురాను డిజిటల్ ఆయుధాలు సరఫరా చేసే ఉత్పత్తిదారుగా మారిపోయింది. సాంకేతికత పేరుతో అణచివేత, జాతి ప్రక్షాళనకు సహాయపడే నిఘా వ్యవస్థలకు సహాయం చేస్తోంది' అని ఆమె తీవ్రంగా విమర్శించారు. భారతీయ సంతతికి చెందిన వానియా సంస్థలో ఏడాదిన్నర నుండి విధులు నిర్వర్తిస్తున్నారు. సంస్థ కార్యకలాపాలను తీవ్రంగా నిరసించిన వానియా 50వ వార్షికోత్సవ సభలో దిగ్గజ మేధావుల ఎదుట తన గొంతును బలంగా వినిపించారు.



'మైక్రోసాఫ్ట్ టెక్నాలజీతో గాజాలో యాభైవేల మంది పాలస్తీనియన్లు హత్య చేయబడ్డారు. మీకు ఎంత ధైర్యం? వాళ్ల రక్తంతో మీ చేతులు తడిసిపోయాయి. ఈ మానవ హననాన్ని ఇకనైనా ఆపండి. ఇజ్రాయెల్ తో సంబంధాలను తెంచుకోండి' అని అరుస్తున్న వానియాని సిబ్బందిని బలవంతంగా బయటికి తీసుకెళ్లారు. పాలస్తీనీయుల దుర్భర జీవితాలను కళ్లకుకట్టిన అసోసియేటెడ్ ప్రెస్ నివేదికలను వానియా ఈ సందర్భంగా ఉదహరించారు. ఇజ్రాయెల్ వర్ణవివక్ష పాలనను, గాజాలో పాలస్తీనియన్ల మారణహోమాన్ని ప్రారంభించడంలో మైక్రోసాఫ్ట్ కీలక పాత్ర పోషించిందని ఆ నివేదికలో స్పష్టం చేశారు. సంస్థ వార్షికోత్సవం ముగిసిన తరువాత గంటల వ్యవధిలోనే ఈ ఇద్దరు ఉద్యోగులకు లేఆఫ్ లెటర్లు జారీచేశారు. ఉద్యోగినులు లేవనెత్తిన అంశాలపై ఏమాత్రం చిత్తశుద్ధి లేని మైక్రోసాఫ్ట్ సంస్థ ఆ లేఖలో ఈవిధంగా ప్రస్తావించింది. 'ఖ్యాతిని పొందడానికి వీరు ఎంతో తహతహలాడిపోయారు. అందుకే కొన్ని లక్షల మంది ఎదురు చూస్తున్న పెద్ద కార్యక్రమానికి అంతరాయం కలిగించేలా ప్రవర్తించారు. ఈ దుస్సాహసాన్ని మేం సహించం. వీరిలో ఒక ఉద్యోగి తన రాజీనామాని ప్రకటించారు. అయితే అందులో ప్రస్తావించిన తేదీ కంటే 5రోజుల ముందుగానే ఆమెని మేం విధులు నుంచి తొలగిస్తున్నాం' అని రాశారు. తప్పును ఎత్తిచూపితే సహించలేని ఆధిపత్య ధోరణి ఈ లేఖలో కనిపిస్తోంది. ప్రపంచంలోనే అతి పెద్ద సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్. అటువంటి సంస్థ చేసే కార్యకలాపాలపై తమ నిరసనను వ్యక్తపరిచిన ఈ మహిళా ఉద్యోగుల ధైర్యానికి హాట్సాప్ చెప్పాల్సిందే. ఉద్యోగం పోతుందని తెలిసినా అన్యాయాన్ని ఎదిరించాల్సిందేనని గళమెత్తిన ఈ ధీరవనితలు ప్రశంసలకు అర్హులు. సాంకేతికత పేరుతో మానవ హననానికి కారణమవుతున్న వ్యక్తుల, సంస్థల చర్యలకు ఈ సంఘటన చెంపపెట్టు. గతంలో ఆమె ఖాతాలో ఉన్న సమాచారం మేరకు ఆమె మైక్రోసాఫ్ట్ ఉద్యోగిగా కెరియర్ ఎంచుకోక ముందు టీ కన్సల్టెంట్‌లో పనిచేశారు.

# ఇంకా ఆ ఫీలింగేనా?

**విజయవాడ,తెలంగాణ దిశ:**వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇంకా మారాల్సి ఉంది. గత ఐదేళ్లలో తాను చేసిన తప్పులను ఆయన సమీక్షించుకోవాల్సి ఉంది. ప్రధానంగా జగన్ అధికారంలో లేనప్పుడు అందుబాటులో ఉన్నట్లే అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎమ్మెల్యేలకు, ముఖ్య కార్యకర్తలకు చేరువగా ఉండాల్సిన అవసరం ఉంది. గత ఐదేళ్లలో ఎమ్మెల్యేలను చివరకు మంత్రులను కూడా ఆయన కలవలేదు. కనీసం తమ నియోజకవర్గాల సమస్యలను చెప్పుకునేందుకు కూడా ఆయన అవకాశం ఇవ్వలేదు. అంతా ముఖ్యమంత్రి కార్యాలయం మాత్రమే ఎమ్మెల్యేలు, మంత్రులతో డీల్ చేసింది. నాడు ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి చెప్పిన ఫీడ్ బ్యాక్ ను మాత్రమే జగన్ పరిగణనలోకి తీసుకున్నారు.అంతే తప్పించి పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలను, నేతలను పట్టించుకో లేదు. కనీసం 2014 నుంచి 2019 ఎన్నికల వరకూ పార్టీ కోసం ఆర్థికంగా నష్టపోయిన వా రిని కూడా జగన్ గుర్తించలేదు. వారు తీవ్రంగా నష్టపోయారని తెలుసు.ఆర్థికంగా ఇబ్బందులుపడుతున్నారని తెలు సు. కానీ వారిని ఆదుకునే ఏ ఒక్క కార్యక్రమాన్ని కూడా జగన్ చేపట్టలే కపోయారు. జిల్లాలకు వెళ్లినా ఎమ్మెల్యేలు కలిసినా పెద్దగా వారితో మాట్లాడింది లేదు. ముఖ్యమైన కార్యకర్తలు, నేతలను కూడా దూరంగా ఉంచారు. ఐదేళ్ల పాటు వారు ఉన్నారని కూడా జగన్ గుర్తించలేదు. దీంతో మొన్నటి ఎన్నికల్లో తమ పవరేంటో కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలు జగన్ కు రుచి చూపించారు.తాము జగన్ పై అభిమానంతో కులాలను పక్కనపెట్టి పదవులు రాకపోయినా తాము ఇబ్బందులు పడలేదని, కానీ తమను పట్టించుకోకపోవడమే బాధించిందని కార్యకర్తలు చెబుతున్నారు. ఎన్నికలకు ముందు వైసీపీ సోషల్ మీడియా కూడా బలహీనం కావడం కూడా నాటి జగన్ ఓటమికి ఒక కారణంగా చెబుతారు. అంతా ఐప్యాక్ టీం మీద ఆధారపడటం, కోటరీ చుట్టూనే ఆయన తిరుగుతుండటంతో వాస్తవ పరిస్థితులు జగన్ దృష్టికి వెళ్లలేదని, ఎన్ని పథకాలు అమలు చేసినా, ఎన్ని అభివృద్ధి పనులు నియోజకవర్గాల్లో చేసినా చెప్పే వారు లేక గత ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతినిందన్న విశ్లేషణలు వెలువడ్డాయి.అదే సమమయంలో జగన్ ఒక్కడే తానే స్టార్ క్యాంపెయినర్ గా వ్యవహరించడం కూడా పార్టీ పరాజయానికి కారణంగా చెబుతారు.జగన్ ఈసారైనా తాను మారాలి. కార్యకర్తలను చేరదీయాలి. వారి ఆర్థిక అవసరాలు తీర్చలేకపోయినా సరే... కనీసం వారు కోరుకునేది ఒక్క పలకరింపు మాత్రమేనని అంటున్నారు. సెక్యూరిటీ రీజన్ పేరుతో తమను దూరం పెడితే వచ్చే ఎన్నికల్లోనూ పరిస్థితుల్లో మార్పులు రాదని హెచ్చరిస్తున్నారు.



## పవన్ స్ట్రాటజీ తో జగన్‌కు ఇబ్బందులు తప్పవా..?

**విజయవాడ,తెలంగాణ దిశ:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీని నియోజకవ ర్గాల్లోబలోపేతం చేయడం మీద కంటే ఎక్కువగా వ్యూహాలపైనే ఆధా రపడుతున్నట్లుంది. అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత కూడా పవన్ కల్యాణ్ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయడం, ప్రతి నియోజకవర్గంలో జనసేన ఇన్ ఛార్జులను నియమించకపోవడం వం టివి చేయకపోవడం కూడా వ్యూహంలో భాగమేనని అంటున్నారు. తక్కువ స్థానాలు తీసుకుని అయినా హండ్రెడ్ పర్సెట్ స్ట్రయిక్ రేటును సాధించడమే లక్ష్యంగా ఆయన పనిచేయాలనుకుంటున్నారు. మరొక వైపు చంద్రబాబు నాయుడుతోనూ, ఢిల్లీలోని బీజేపీ పెద్దలతో సయో ధ్యగా ఉంటూనే ముందు అనుభవం సంపాదించుకోవాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లుంది.అందుకే అవకాశం ఉన్నప్పుడల్లా చంద్రబా బును తన మాటలతో ఆకాశానికి ఎత్తుతున్నారు. చంద్రబాబు నాయు డు పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని చెబుతూ టీడీపీ కార్యకర్తలతో పాటు కమ్మ సామాజికవర్గం ఓటర్లకు కూడా పవన్ కల్యాణ్ దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. అదే సమయంలో పవన్ కల్యాణ్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడతారన్న పేరును ఇప్పటికే తెచ్చుకున్నారు. ప్రధానంగా గిరిజనుల ఓట్లను ఆయన కొల్లగొట్టేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా ఎస్టీ నియోజకవర్గాల్లో వైసీపీ నేటికీ బలంగా ఉంది. అలాంటి చోట తాను తరుచూ పర్యటిస్తూ ఆ గ్రామాల్లో రహదారులను నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పవన్ చేస్తున్న ఈ ప్రయత్నాలతో ఎస్టీ నియోజకవర్గాలు కూటమి పార్టీలకు చేరువయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు గ్రేడింగ్..!





**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణలో ఈసారి కూడా పాతవిధానంలోనే ఇంటర్ ప్రవేశాలు కల్పించనున్నారు. రాష్ట్రంలోని ఇంటర్ కాలేజీల్లో ప్రవేశాలకు వచ్చే విద్యాసంవత్సరం (2025-26) నుంచి ఆన్‌లైన్ విధానం అమలు చేయాలని విద్యాశాఖ భావించిన సంగతి తెలిసిందే. అయితే ఆన్‌లైన్ విధానం అమలు చేయాలంటే ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. అదేవిధంగా ఒక్కో కళాశాలకు ఫీజు నిర్ణయించాల్సి ఉంటుంది. దిశగా ఇప్పటివరకు ఎలాంటి కసరత్తు జరగలేదు. దీంతో అది కష్టమని ఇంటర్‌బోర్డు నిర్ణయానికి వచ్చింది. ఒకవేళ ప్రభుత్వం ఫీజులు నిర్ణయించినా తాము జేఈఈ, ఎప్‌సెట్, నీట్ తదితర పోటీపరీక్షలకు కూడా శిక్షణ ఇస్తామని, హాస్టళ్లు ఉన్నా యని, ఫీజులను ఎలా నిర్ణయించారంటూ కళాశాలలు న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉంది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఇంటర్ బోర్డు.. వచ్చే విద్యా సంవత్సరానికి పాత విధానమే కొనసాగించాలని నిర్ణయి ంచింది. ఈ విషయాన్ని ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ధ్రువీకరించారు.తెలంగాణలో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలను దోస్త్ (ఆూూ) విధానం ద్వారా నిర్వహిస్తున్న సంగతి విదితమే. అయితే ఇంటర్ ప్రవేశాలకు కూడా ఇదే తరహాలో 'జోస్ట్ (ఏూూ)' ద్వారా ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియ 2025 విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిం చాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కసరత్తు చేస్తోంది. పదోత రగతిలో ఈ సారి గ్రేడింగ్ విధానం ఉండదు. గతంలో మాదిరిగానే మార్కులతో ఫలితాలను ప్రకటించనున్నారు. ఆన్‌లైన్ అడ్మిషన్ల కోసమే మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. జోస్ట్ విధానంలో 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులు జూనియర్ కళాశాలలను ఆన్‌లైన్‌లో ఆప్షన్లు పెట్టుకోవచ్చు. అలాగే మెరిట్ ఆధారంగానే సీట్లను కాలేజీలను కేటాయిస్తారు. తెలంగాణలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు అనుబంధ గుర్తింపు ఇచ్చేందుకు ఇంటర్ బోర్డు ఏప్రిల్ 3న నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని కాలేజీలు షెడ్యూల్ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఒక ప్రకటనలో తెలిపారు. కాలేజీలు ఇంటర్‌బోర్డు అనుబంధ గుర్తింపు పొందాకే నడపాల్సి ఉంటుంది. కొత్త కాలేజీల ఏర్పాటుకు అను మతితోపాటు, ఇప్పటికే నడుస్తున్న కాలేజీలకు గుర్తింపును ఇవ్వడంతోపాటు, వీటిల్లో అదనపు సెక్షన్లకు ఏటా అనుబంధ గుర్తింపును పునరుద్ధరిస్తుంటారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యే నాటికి అనుబంధ గుర్తింపు జారీ ప్రక్రియ ముగియాల్సి ఉంటుంది. సంబంధిత కళాశాలల యాజమాన్యాలు ఏప్రిల్ 5 నుంచి మే 4 వరకు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆలస్య రుసుంతో జూన్ 8 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టంచేశారు. అయితే గృహ, వాణిజ్య సముదాయాల పరిధిలో నడుస్తున్న 217 ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై నిర్ణయాన్ని ప్రకటించలేదు. కళాశాల భవన రిజిస్ట్రేషన్ డీడ్ లేదా లీజు డీడ్, అప్రూవ్డ్ బిల్డింగ్ ప్లాన్, ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీ, కార్పస్ ఫండ్, స్ట్రక్చరల్ సౌండ్‌నెస్ సర్టిఫికెట్, శానిటరీ సర్టిఫికెట్, బోధనా సిబ్బంది డాక్యుమెంట్లు, ఆటస్థలం డాక్యుమెంట్లను దరఖాస్తుతోపాటు సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలో అవసరమయ్యే సర్టిఫికేట్లు..: వ్యాలీడ్ బిల్డింగ్ ఓనర్‌షిప్/ రిజిస్టర్డ్ లీజ్ డీడ్ ఆఫ్ కాలేజ్ బిల్డింగ్. బిల్డింగ్ ప్లానింగ్ అప్రూవల్ సర్టిఫికేట్. ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్/ ఫైర్.వ్యాలీడ్ ఎఫ్‌డీఆర్ (కార్పస్ ఫండ్). స్ట్రక్చరల్ సౌండ్‌నెస్ సర్టిఫికేట్. శానిటరీ సర్టిఫికేట్. టీచింగ్ స్టాఫ్ డాక్యుమెంట్లు. ప్లే గ్రౌండ్ సంబంధిత డాక్యుమెంట్లు. ముఖ్యమైన తేదీలు..: ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తుకు అవకాశం: 04.05.2025. రూ.1,000 ఆలస్యరుసుముతో దరఖాస్తుకు చివరితేది: 11.05.2025. రూ.5,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 18.05.2025రూ.10,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 25.05.2025. రూ.15,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 01.06.2025. రూ.20,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 08.06.2025

## స్విస్ లో బురఖా బ్యాన్..

న్యూఢిల్లీ: స్విట్జర్లాండ్‌లో బహిరంగ ప్రదేశాల్లో బురఖా ధరించడంపై నిషేధం అమల్లోకి వచ్చింది. ప్రజలు తిరిగే ప్రైవేట్ భవనాల్లో కూడా బురఖా నిషేధించబడుతుంది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి 1,000 స్విస్ ఫ్రాంక్‌లు (రూ. 96,947) జరిమానా విధించబడుతుంది. ఈ నిర్ణయాన్నిముస్లిం సంస్థలు,హక్కుల కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2021లో జరిగిన దేశవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణలో, 51 శాతం మంది బురఖా నిషేధానికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ నిర్ణయాన్ని అక్కడి పార్లమెంట్ కూడా ఆమోదించింది. దాదాపు 8.85 మిలియన్ల జనాభా కలిగిన స్విట్జర్లాండ్‌లో, ముస్లింలు 5 శాతం ఉన్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం, బహిరంగ ప్రదేశాల్లో ముఖాన్ని కప్పి ఉంచడం నిషేధించబడింది, ఈ నిబంధనను ఉల్లంఘిస్తే వెయ్యి స్విస్ ఫ్రాంక్‌ల (దాదాపు రూ. 96 వేలు) జరిమానా విధించబడుతుంది. స్విట్జర్లాండ్‌లో 2021ప్రజాభిప్రాయ సేకరణలో ఆమోదించబడిన ఈ నిషేధాన్ని ముస్లిం సంస్థలు విమర్శించాయి. విశేషమేమిటంటే, 2009లో దేశంలో కొత్త మినార్ల నిర్మాణాన్ని నిషేధించిన గ్రూపునే బురఖాపై నిషేధం విధించింది. 2021లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో స్విట్జర్లాండ్‌లో 51.21 శాతం మంది ప్రజలు ఈ నిషేధానికి మద్దతుగా ఓటు వేశారు. మితవాద స్విస్ పీపుల్స్ పార్టీ దేశంలో బురఖా నిషేధాన్ని ప్రతిపాదించింది, ఇది దేశ సాంస్కృతిక విలువలు, ప్రజా భద్రతను కాపాడుతుందని వాదించింది. దీని తరువాత, 2022 సంవత్సరంలో దేశ జాతీయ కౌన్సిల్ ఈ చట్టాన్ని ఆమోదించింది. దీని ప్రకారం, బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, దుకాణాలు, రెస్టారెంట్లలో మహిళలు తమ ముఖాలను పూర్తిగా కప్పి ఉంచడం నిషేధించబడింది. బురఖా నిషేధానికి సంబంధించి స్విస్ ప్రభుత్వం విమానాల్లో లేదా దౌత్య, కాన్సులర్ ప్రాంగణాల్లో బురఖా నిషేధం వర్తించదని స్పష్టం చేసింది. ఇదికాకుండా,మతపరమైన ప్రదేశాలు, ఇతరపవిత్ర ప్రదేశాలలో ఒక వ్యక్తి తనముఖాన్ని కప్పుకోవడానికి కూడా అనుమతించబడతా రు. ఆరోగ్యం,భద్రతా కారణాలు,సాంప్రదాయ ఆచారాలు లేదా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఫేస్ కవర్లు అనుమతించబడతాయని ప్రభుత్వం తెలిపింది. కళాత్మకలేదా వినోద కారణాలతో పాటు ప్రకట నల ప్రయోజనాల కోసం వారికి ఈ ఆమోదం మంజూరు చేసింది. 2022లో కొంతమంది ముస్లిం మహిళలు ధరించే బురఖా వంటి ముఖ కవచాలను నిషేధించాలని స్విట్జర్లాండ్ పార్లమెంటు దిగువ సభ ఓటు వేసింది. జాతీయ కౌన్సిల్ ఈ చట్టానికి వ్యతిరేకంగా 29 ఓట్లతో పోలిస్తే 151ఓట్లతో ఆమోదించింది. అనేక ముస్లిం సంస్థల అభ్యంతరాలు ఉన్నప్పటికీ రైట్-వింగ్ స్విస్ పీపుల్స్ పార్టీ ఈ చట్టం కోసం ముందుకు వచ్చింది. ఇలా చేయడంలో స్విట్జర్లాండ్ మొదటి దేశం కాదు, ఐరోపాలోని బెల్జియం, డెన్మార్క్, ఫ్రాన్స్ వంటి దేశాలు కూడా ఇలాంటి ఆంక్షలు విధించాయి. అయితే,యూరోపియన్ దేశాలలో మత స్వేచ్ఛకు సంబంధించి చాలాసార్లు ప్రశ్నలు తలెత్తాయి. ప్రజా భద్రత పేరుతో చేసిన ఈ చట్టాల ద్వారా ముస్లిం మహిళలపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు.

# టెక్నాలజీ బంధాలను దూరం చేస్తోందా..?

టెక్నాలజీ బంధాలను బలోపేతం చేస్తోందా, మనుషులను దూరం చేస్తోందా అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. ఆధునిక టెక్నాలజీ ప్రపంచాన్ని అరచేతిలో పెట్టేస్తోంది. కానీ, మన చిన్న ప్రపంచాన్ని మాత్రం కొన్ని మైళ్ల దూరానికి తీసుకుపోతోంది. మునపటి తరానికి ప్రస్తుత తరానికి ఆలోచనలు, ఆచరణలో చాలా తేడా వుంది. దీనికి ప్రధాన కారణం టెక్నాలజీ అని చెప్పవచ్చు. తరానికి తరానికి మధ్య ఈ తేడా ఉండటం సహజమే కానీ. కానీ ఈ సహస్రాబ్ది జనరేషన్ స్పీడ్ మామూలుగా లేదు. పాతిక, ముప్పయ్ ఏళ్ల క్రితం మొబైల్ ఫోన్లు లేవు, స్కూలు, కాలేజీ నుంచి ఇంటికి వచ్చి అమ్మా నాన్నలతోనే గడిపేవారు. ఇప్పటిలా ఇంట్లో వేర్వేరు గదులు లేవు. హాల్‌లోనే చదువులు ఉండేవి. పిల్లలు రహస్యంగా ఏ పని చేయాలన్నా కష్టంగానే ఉండేది. తల్లిదండ్రులు, ఇంట్లో పెద్దవాళ్లు ఓ కంట కనిపెట్టేవారు. పిల్లలు తల్లిదండ్రుల మాటకు చాలా విలువ ఇచ్చేవాళ్లు. కానీ ఇప్పుడు, 13,14 ఏళ్లకే పిల్లల చేతికి మొబైల్ ఫోన్ వస్తోంది. స్కూలులో పాఠాలు నేర్చుకోవడానికి, రీసెర్చ్‌కి మొబైల్ ఫోన్ లేకపోతే ఎలా అని అడగడంతో, తోటి పిల్లల దగ్గర ఎక్కడ తక్కువైపోతారో, చదువులో ఎక్కడ వెనకబడిపోతారో అనే భయంతో తల్లిదండ్రులు పిల్లల చేతిలో స్మార్ట్ ఫోన్ పెట్టక తప్పట్లేదు. మొబైల్ చేతిలోకొచ్చాక వాళ్ల స్నేహాలు ఎవరితో ఎలా ఉంటున్నాయో అంచనా వేయలేరు.



సైబర్ నేరాలు, సైబర్ మోసాలు, ఆడపిల్లలను మోసం చేయడం, అపరిచితులతో స్నేహాలు, డేటింగ్ ఇవన్నీ మొబైల్ ఫోన్ల వల్ల పెరుగుతున్నాయి. టెక్నాలజీ చేతుల్లోకి రాగానే, ప్రపంచం చేతుల్లోకి వచ్చేసింది. గత తరంలో పిల్లలు తమకు తెలియని విషయాల గురించి పెద్దవాళ్లను ప్రశ్నలు అడిగేవారు. ఇప్పుడు గూగుల్ తల్లిని అడుగుతున్నారు. ఫోన్లు, టీవీలు పిల్లలకు ఫ్రెండ్స్‌గా మారిపోయాయి.

ఇంటికి చుట్టాలు, స్నేహితులు వస్తే, వాళ్లతో గడపడానికి, కనీసం ఐదు నిమిషాలు పలకరించేందుకు కూడా ఈ తరం పిల్లలకు ఓపిక ఉండటం లేదు. అవతలి వ్యక్తులు మాట్లాడుతుంటే, వీళ్లు ఫోన్లు చూసుకుంటూ, ఇంటికొచ్చిన వారి పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది పేరెంట్స్ పెంపకం తప్పో, టెక్నాలజీ తప్పో అర్థం కాని పరిస్థితి. ఇక,ఇంట్లో అందరూ కలిసి భోజనం చేసే సంస్కృతి ఎప్పుడో పోయింది. దీంతో, కుటుంబ సభ్యుల మధ్య మాటలే కరువయ్యాయి. డబ్బులు కావాలంటే మాత్రం ప్రేమగా ఓ ఐదు నిమిషాలు మాట్లాడతా రు. ప్రతిబంధాన్నీ ఓ డీల్‌లా చూడటం అలవాటైపోయింది. మానవ సంబంధాలు యాంత్రికంగా మారిపోయాయి.

అసాధారణ ప్రవర్తనను ఈ జనరేషన్ సాధారణం చేశారు. ఐతే, ఈ తరం వారు దీర్ఘ కాలంలో ఒత్తిడికి, అసహనానికి లోనయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నా యి. క్షణకాలపు ఆకర్షణలో ఏర్పడే పరిచయాలకు శాశ్వతత్వం ఉండదు. ఆన్‌లైన్ చాట్‌లు, కొన్ని రోజులు గడిపిన తర్వాత గొడవలు సాధారణం అయ్యాయి. సైబర్ సైకాలజీ, బిహేవియర్ అండ్ సోషల్ నెట్ వర్కింగ్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో ఆన్‌లైన్‌లో కలిసిన జంటల సంబంధాలు

ఆఫ్‌లైన్‌లో కలిసిన వారి కంటే భిన్నంగా ఎలా ఉంటాయనే అంశాలను పరిశీలిం చింది. ఈ అధ్యయనంలో ఆన్‌లైన్ డేటింగ్‌లో ఏర్పడే సంబంధాలు విఫలమవుతాయని, బలహీనంగా ఉంటాయని చెప్పడం తప్పు అని అధ్యయనకారులు పేర్కొన్నారు.

నేటి యువత సంబం ధాలను ఏర్పరచుకోవడంలో, నిర్వహించడంలో టెక్నాల జీ కీలకమైన మార్పులు తీసుకువచ్చింది. ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లాంటి సోషల్ మీడియా ఫారాలు వాట్సాప్, సిగ్నల్ లాంటి మెసేజింగ్ అప్లికేషన్లు తక్షణ కనెక్టివిటీని అందిస్తున్నాయి.

# ఇక్కడ కరెంటు ఉండదు.. మొబైల్ ఉపయోగించరు..





జీవన విధానాన్ని అనుసరిస్తున్నారు. 'పరమాత్మకు చేరువయ్యే వికాసమార్గం.. సనాతన ధార్మిక జీవనం'గా భావించి సరికొత్త జీవన విధానాన్ని అనుసరిస్తున్నారు. కాలం మారుతున్న కొద్దీ అలవాట్లు, పద్ధతులు మారుతున్నాయి. కాలం మనుషులను అలా ముందుకు నడిపిస్తుంది. కానీ శ్రీకాకుళం జిల్లాలోని కుర్మ గ్రామ ప్రజలు మాత్రం అందుకు భిన్నమైన మార్గాన్ని అనుసరిస్తూ,

అదో కుగ్రామం.. అక్కడ కరెంటు లేదు. టీవీలు లేవు, సెల్‌ఫోన్‌లు లేవు. ప్రస్తుత సమాజాన్ని కుంగదీసే లక్షణాలేవీ అక్కడ కనిపించవు. ప్రజలంతా ఆధ్యాత్మిక చింతనతో బాహ్య ప్రపంచాన్ని చూస్తూ ప్రకృతి ఒడిలో హాయిగా జీవించేవారు. ఉన్నత చదువులు, పెద్ద ఉద్యోగాలతో సంపన్న జీవితాన్ని అనుభవించినా.. జీవిత పరమార్థం ఇదేనని భావించే వారంతా.. 'అభివృద్ధి పథం'గా అన్వేషణలో భాగంగా కొత్త

కాలానికి వ్యతిరేకంగా నిలబడి, పూర్తిగా పాత పద్ధతులనే అనుసరిస్తున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లాలో ఒక గ్రామం ఉంది, ఇక్కడ ప్రజలు సంవత్సరాలుగా వైదిక సంప్రదాయం ప్రకారం జీవిస్తున్నారు. ప్రకృతి ఒడిలో ఉన్న ఈ గ్రామం పేరు కూర్మ గ్రామం . ఇక్కడి ప్రజల జీవన విధానం ఇప్పటికీ సంప్రదాయంగానే ఉంది. ఇక్కడి ప్రజలు గురుకుల సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. గ్రామస్తులు కూడా పాత పద్ధతుల్లోనే వ్యవసాయం చేస్తున్నారు. వ్యవసాయానికి యంత్రాలు, రసాయనాలు ఉపయోగించరు. కూర్మ గ్రామ ప్రజలు ఆధునికతకు దూరంగా ఉన్నారు. గ్రామంలో మట్టి, ఇసుక, సున్నంతో చేసిన ఇళ్లు కనిపిస్తాయి. ఇల్లు కట్టుకోవడానికి ఇసుకలో నిమ్మ, బెల్లం, ఇతర వస్తువులను కలుపుతామని ప్రజలు అంటున్నారు. వాటి సహాయంతో గోడలు కలుపుతారు.

ఇళ్ల నిర్మాణానికి సిమెంటు, ఇనుము ఉపయోగించరు.

ఈ గ్రామంలో మొత్తం 56 మంది నివసిస్తున్నారు. గ్రామంలోని ప్రజలు ఏళ్ల తరబడి వైదిక సంప్రదాయం ప్రకారం జీవిస్తున్నారు. ఊరిలో వేదాలు నేర్పే ఒక గురువు ఉన్నాడు. గ్రామంలోనే బట్టలు నేసేవారూ, కుట్టేవారూ ఉన్నారు. గ్రామంలో ఒక వడ్రంగి కూడా ఉన్నాడు. ఇక్కడ నల్ల బియ్యం, ఎర్ర బియ్యం సాగు చేస్తారు. బట్టలు ఉతకడానికి డిటర్జెంట్ కూడా ఉపయోగించరు. ఇక్కడి ప్రజలు సహజమైన కుంకుడు కాయ రసంతో బట్టలు ఉతుకుతారు.


2018లో ఇంటర్నేషనల్ కృష్ణ కాన్షియస్‌నెస్ సొసైటీ వ్యవస్థాపకుడు భక్తి వేదాంత స్వామి ప్రభుపాద, అతని శిష్యులు ఇక్కడ తమ గుడిసెను స్థాపించారు. సాయంత్రం వారిచే ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రామాయణం, వేదాలు, పురాణాలు, ఇతర హిందూ గ్రంథాల గురించి ప్రజలకు సమాచారం ఇవ్వబడుతుంది.

ఇక్కడి విద్యార్థులు తెలుగు, సంస్కృతం, ఆంగ్లం, హిందీ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉన్నారు. గ్రామంలో కరెంటు లేదు. ప్రజలు ఫ్యాన్లు, టీవీలు, ఫోన్లు ఉపయోగించరు.

గ్రామంలో నివసించడానికి నియమాలు ఏమిటి : ఈ గ్రామంలో వసతి, భోజనం ఉచితం. ఇక్కడ నివసించాలనుకునే వారు ఇక్కడి నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. మహిళలు ఒంటరిగా జీవించడానికి వీలు లేదు. వారు తమ తండ్రి, భర్త లేదా సోదరులతో వచ్చినట్లయితే, వారు ఉండడానికి అనుమతిస్తారు. ఆశ్రమంలో ఉన్నంత కాలం తెల్లవారుజామున 3.30 గంటలకు నిద్రలేచి దైవ పూజ చేయాలి. ఉదయం భజన, ప్రసాదం తీసుకున్న తర్వాత తమ రోజువారీ పనులు ప్రారంభిస్తారు.



# 'పని-జీవితం' మధ్య... అసమతుల్యత



'ఎక్కడమ్మా నువ్వు లేనిది / ఏమిటీ నువ్ చేయలేనిదీ వ్యవసాయంలో నువు లేకుంటే/ నోటికాడికి కూడే రాదు/ సమాజ గమనం నువు లేకుంటే గతితప్పి గంగపాలవుతుంది' అంటారు కవి దేవేంద్ర. భూస్వామ్య సమాజం స్త్రీని సొంత ఆస్తిగా, వంటింటికే పరిమితంజేసి, జీతంలేని పనిమనిషిగా చేస్తే పెట్టుబడిదారీ విధానం స్త్రీ ఉనికినే సరుకుగా మార్చింది. దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగడంతో పాటు వారి 'పని-జీవితం' మధ్య అసమతుల్యత కూడా అంతే వేగంగా పెరుగుతోంది. స్త్రీ పురుషులిద్దరూ ఒకేలాంటి ఉద్యోగం చేస్తున్నా ఇంటా బయటా పురుషుని ఉద్యోగానికి, ప్రమోషన్‌కు వున్న ప్రాధాన్యత స్త్రీకి వుండదు. 'ఆర్థిక స్వేచ్ఛ, ఆత్మగౌరవం, స్వంత ఆలోచన, స్వయం నిర్ణయ శక్తి, స్త్రీల ప్రగతికి దోహదం చేస్తాయ'ని యునెస్కో-2002లో ప్రచురించిన 'జెండర్ సెన్సిటివిటీ-ఎ ట్రైనింగ్ మాన్యువల్' నివేదిస్తోంది. కానీ, ఆచరణలో స్త్రీ జీవితం- శ్రమ మధ్య సమతుల్యతలో తీవ్రమైన అంతరం వుంది. ఈ తరం పురుషులు కొందరు ఇంటిపనిలో భార్యకు కొంత సాయం చేసినా, ముఖ్యమైన నిర్ణయాల్లో పురుషులదే పైచేయి. భార్య సంపాదన మీద నియంత్రణ కూడా పురుషులదే. స్త్రీలను పురుషులతో సమానంగా గుర్తించాలని, మానవ సంబంధాలలో మౌలికమైన మార్పులు రావాలని చెబుతూ 'లింగభేదం లేకుండా కుటుంబ సభ్యుల మధ్య ఇంటి పనిని సక్రమంగా పంచుకోవడంపై దృష్టి పెట్టండి' అంటారు అక్‌సోన్ కూల్.

భారత్‌లో ఉద్యోగాలు చేసే మహిళల సంఖ్య పెరుగుతోంది. అయితే, పని ప్రదేశంలో ఎంత ఒత్తిడికి గురవుతున్నా, ఇంటి పనిలో ఎలాంటి మినహాయింపు వుండదు. 'ఇంటెడు చాకిరి చేస్తూ/ పిల్లపాపలను కని పెంచుతూ/ ఉద్యోగము చేసి సంపాదిస్తూ/ జీతమంతా భర్త చేతిలో గుమ్మరించి/ బస్సు చార్జీలకై భర్త ముందు/ చేయి చాచి అర్థించిన నాడు-/ సిగ్గుతో ముడుచుకున్న చిరునవ్వును నేను' అంటారు డాక్టర్ వాసా ప్రభావతి. మహిళలు ఉద్యోగం చేయడానికి అంగీకరిస్తున్నప్పటికీ ఇంటి పనిభారం, పిల్లల సంరక్షణ బాధ్యతలను పంచుకోడానికి సగటు భారతీయ కుటుంబాల్లోని పురుషులు సిద్ధపడటంలేదు. ఉద్యోగులైన స్త్రీలు 5.8 గంటల సమయం ఇంటి పని చేయడానికి వెచ్చిస్తుండగా, నిరుద్యోగులైన పురుషులు 3.5 గంటలు, ఉద్యోగులైన పురుషులు 2.7 గంటలు మాత్రమే ఇంటి పని చేస్తున్నారని 'డేటా పాయింట్' ప్రచురించింది. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ 15-59 సంవత్సరాల వయసు గల స్త్రీ పురుషుల్లో 85 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు ఇంటి పనుల్లో నిమగ్నమై వుంటున్నారని లెక్కలు చెబుతున్నాయి. ఆడిటింగ్, ఐటీ, మీడియా వంటి రంగాల్లో వున్న మహిళలు వారానికి 55 గంటల కంటే ఎక్కువ సమయం పని చేస్తున్నారు. ఇది వారంలో ఆరు లేదా ఐదు రోజుల పనిని బట్టి ప్రతి రోజూ 9-11 గంటలు పని చేస్తున్నారని అంచనా. సగటు స్త్రీకి శ్రమ-జీవితం మధ్య సమన్వయం కుదరడం లేదు. 'సమస్యంతా అమ్మనుఅమ్మలా,మనిషిలా ఎలా చూడాలన్నదే/నేను అమ్మనో బొమ్మనో కాకుండా/ మనిషిగా ఎలా నిలబడాలన్న దే!!' అంటారు. సమాజంలో శ్రామిక బానిసయ్యిందో, మనిషిగా ఎందుకు కాకుండా పోయిందోనని ఆవేదన వ్యక్తం చేస్తారు కవయిత్రి శోభారాణి. ఒక సర్వే ప్రకారం స్త్రీలలో 81.2శాతం మంది వేతనంలేని గృహ సేవలలో నిమగమై వున్నారు. గృహ నిర్వహణ, పిల్లలు, అనారోగ్యం, వృద్ధుల సంరక్షణ కోసం పురుషుల కంటే పదిరెట్లు ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తున్నారని ఆ సర్వే తేల్చింది. 'మహిళలంద రూ పని చేస్తారు,కానీ వారందరికీ జీతం లేదు' అంటారు నోబెల్‌ప్రైజ్ గ్రహీత, ఆర్థికవేత్త క్లాడియా గోల్డిన్. శ్రమ, జీవితంఈ రెండిటి మధ్య సమతుల్యత సాధించడంలో మహిళలకు అనేక కష్టాలు ఎదురవుతున్నాయి. 'స్త్రీ, పురుషులలో వర్క్-లైఫ్ బ్యాలెన్స్ సాధించాల ంటే ఇంటి పని విషయంలో పురుషుడు తప్పక సాయపడాలి. ప్రస్తుతం వర్క్ కల్చర్ మారిపోయిన నేపథ్యంలో ఇంటి నుంచి కూడా స్త్రీకి పూర్తి స్వేచ్ఛ లభించాలి' అని ఐఐఎం-అహ్మదాబాద్ ప్రొఫెసర్ సతీశ్ దియోధర్ నివేదిక వెల్లడించింది. స్త్రీల ఆరోగ్యం, వారి ప్రత్యేక పరిస్థితుల రీత్యా ఆయా సంస్థలు, ప్రభుత్వాలు కొన్ని నిబంధనలను సడలించాలి. ముఖ్యంగా కుటుంబం వారికి బాసటగా నిలవాలి. అప్పుడే సమతుల్యత సాకారమౌతుంది.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు చుక్కలే..!



**హైదరాబాద్,తెలంగాణ దిశ:**ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ పోలీసులు సీరియస్‌గా దృష్టిపెట్టారు. అమెరికా ఉన్న నిందితులను ఎలాగైనా ఇండియాకు రప్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా నిందితులు ఏదో ఒక రూపంలో తప్పించుకుంటు న్నారు. ఈ క్రమంలో సరికొత్త అస్త్రాన్ని ప్రయోగించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కేంద్ర హోం శాఖకు నివేదిక వెళ్లినట్టు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిపైనే గడిచింది. తొలుత ఫోన్‌ట్యాపింగ్ పై దృష్టి సారిం చారు పోలీసులు. ఈ క్రమంలో చాలామందిని అరెస్ట్ చేశారు.ఇప్పటికే పలువురు రిమాండ్‌లో ఉన్నారు. కేసు నమోదు తర్వాత అమెరికాకు వెళ్లిపోయారు కీలక నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు. వారిని రప్పించేందుకు పోలీసులు చేయని ప్రయత్నాలు లేవు. ఎప్పటికప్పుడు తిప్పుకొడుతూ వస్తున్నారు నిందితులు.పోలీసు వర్గాల నుంచి అందు తున్న సమాచారం మేరకు.. అమెరికాలో ఉన్న ఇద్దరు నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులపై ఎక్స్‌ట్రడిషన్ అస్త్రాన్ని ప్రయోగించాలని నిర్ణయించుకున్నారట పోలీసులు. కరుడుగట్టిన నేరస్తులను అప్పగించే విషయంలో భారత్–అమెరికా మధ్యఉన్న ఒప్పందాన్ని తెరపై తెచ్చా రు.ఈ క్రమంలో సీఐడీ ద్వారా కేంద్ర హోంశాఖకు నివేదిక సైతం ఇచ్చినట్టు తెలుస్తోంది. అక్కడి నుంచి విదేశాంగ శాఖ ద్వారా అమెరి కాకు నివేదిక వెళ్లాల్సివుంది. అమెరికా ప్రభుత్వం దీన్ని పరిగణనలోకి తీసుకుంటే కచ్చితంగా ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితులు భారత్ రావడం ఖాయమన్నమాట.ఇద్దరు నిందితులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేశారు తెలంగాణ పోలీసులు. విదేశీ వ్యవహారాల శాఖ ద్వారా ఇంటర్ పోల్‌కు సమాచారం పంపించారు. దీనిపై నిందితులు విదేశీ వ్యవహా రాల శాఖలో అప్పీల్ చేశారు. ఓ వైపు ఈ తతంగం జరుగుతుండగా నేరస్తుల అప్పగింత ఒప్పందాన్ని తెరపైకి తెచ్చారు పోలీసులు. నిందితు లు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులు అమెరికాలో అక్రమ వలసదారులుగా నివాసం ఉన్నారు. తమను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని మూడు నెలల కిందట ప్రభాకర్ రావు అమెరికా ప్రభుత్వానికి దరఖాస్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఆ అంశం అక్కడి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందిమంగళవారం నుంచి అమెరికాలో ట్రంప్ సర్కార్ అధికారంలోకి రానుంది. ఈ నేపథ్యంలో నిందితులు అప్పగింత సునా యాశమ వుతుందని ఆలోచన చేస్తున్నారు పోలీసులు. ఈ వ్యవహారం వీలైనంత త్వరగా జరిగితే, నిందితులు చిక్కడం ఖాయమని అంటు న్నారు.

# దేశ వ్యాప్తంగా వేలాది 'జన ఔషధి' కేంద్రాలు




**హైదరాబాద్,తెలంగాణ దిశ:**'దేశ ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన మెడిసిన్ అందివ్వాలి.. తద్వారా వారి ఆరోగ్య సంరక్షణకు భరోసా ఇవ్వాలి' అనే ధ్యేయంతో 2008లో కేంద్ర ప్రభు త్వం 'భారతీయ జన ఔషధి పరియోజన' పథకానికి శ్రీకారం చుట్టింది. దేశ వ్యాప్తంగా వేలాది 'జన ఔషధి' కేంద్రాలను ప్రారంభించింది. దేశవ్యా ప్తంగా కేంద్రాల సంఖ్య 15,057గా నమోదైంది.వచ్చే ఏడాది మార్చి నాటికి ఆ సంఖ్యను 25,000కు పెంచాలని కేం ద్రం లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. కేంద్ర ప్ర భుత్వం తెలంగాణకు కేవలం 199 కేంద్రా లు కేటాయించినప్పటి కీ, వాటికి వినియోగదారుల నుంచిమంచి ఆదరణ లభి స్తు న్నది. సంఖ్యాపరంగా మన రాష్ట్రం దేశం లో 19వ స్థానంలో నిలుస్తున్నది. కేం ద్రాల్లో లభించే జనరిక్ మెడిసిన్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తున్నప్పటికీ, డిమాండ్‌కు తగిన విధంగా కేంద్రం రా ష్ట్రంలో కేంద్రాల సంఖ్యను పెంచడం లేదు. దేశవ్యాప్తంగా 15,057 జన్ ఔ షధి కేంద్రాల సంఖ్య ప్రకారం.. ప్రతి 10 లక్షల జనాభాకు 11 కేం ద్రాలు అందుబాటులో ఉన్నట్లు లెక్క. కానీ.. తెలంగాణకు కేటా యించిన 199 కేంద్రాల పరంగా చూస్తే.. ప్రతి 10లక్షల జనాభాకు కేవలం 2.4 కేం ద్రాలు ఉన్నట్లు తేలింది. రాష్ట్రంలో మరి న్ని కే ంద్రాలు ఏర్పాటు చేయాలనే డిమాం డ్ ప్రజల నుంచి వ్య క్తమవు తున్నది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఏర్పా టు చేసిన జన ఔషధి కేంద్రాల్లో తెలంగాణ వాటా కేవలం 1శాతం అయిన ప్పటికీ.. ఆ కేంద్రాల్లో వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతు ఒడడం విశే షం. మరోవైపు ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 1,427, గుజరాత్‌లో 943, మహా రాష్ట్రలో 784 కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి.చివరి స్థానాల్లో మేఘాలయ, నాగాలా ండ్ రాష్ట్రాలు నిలిచాయి. ప్రస్తు తం మేఘాలయలో 47, నాగాలాండ్‌లో 46 కేంద్రాల ద్వారా వినియోగదా రులకు జనరిక్ మెడిసిన్ లభిస్తున్నది.దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడులో తమిళనా డులో 337, కర్ణాటక 473, ఆంధ్రప్రదేశ్ 276, తెలంగాణలో 199 జన ఔషధి కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. చివరి స్థానంలో కేరళ ఉంది.ఇక్కడ కేవలం 103 కేంద్రాలు మా త్రమే అందుబాటులో ఉన్నాయి.ఔష ధి కేంద్రాల్లో లభించే ఒక్కో జనరిక్ మెడిసిన్‌పై వినియోగదారులకు 50 శాతం నుంచి 90 శాతం రాయితీ లభిస్తుంది. ఇక్కడ లభించే మెడిసిన్ వందశాతం డబ్ల్యూహెచ్‌వో నిర్దేశించిన గుడ్ మాన్యుఫ్యా క్చరింగ్ (జీఎంపీ), భారత అక్రిడిటిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ (ఎన్ఏబీహెచ్) నాణ్యతా ప్రమాణాలతో తయారు చేసినవి కావ డంతో కేంద్రాలకు రోజురో జుకూ మెడిసి న్‌కు ఆదరణ పెరుగు తున్నది. ఈ కేంద్రలు ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తు న్నాయి. కేంద్రాలతో ఔత్సాహిక వ్యాపారులకు సైతం చేయూతని వ్వడం జన ఔషధి పథక లక్ష్యాల్లో ఒక లక్ష్యం.

# ఏపీలో వాట్సప్ గవర్నెన్స్

**విజయవాడ,తెలంగాణ దిశ:** విజన్ ఉన్నవారికి దూరదృష్టి ఎక్కువ. భావితరాల గురించి ఆలోచన చేస్తారు. సమస్యలకు పరిష్కారం కనుగొంటారు. పనులు త్వరగా జరిగేలా చేస్తారు. వ్యయ ప్రయాసలు లేకుండా చూస్తారు. ఉపాధి కల్పనపై దృష్టి పెడతారు.విజన్ ఉంటే.. ఎంత కష్టమైన పని అయినా సులభం అవుతుంది. భావి సమస్యలను పరిష్కరిస్తుంది. ఆటంకాలను తొలగిస్తుంది. అవసరాలను తీరుస్తుంది. వ్యయ ప్రయాసలు లేకుండా చేస్తుంది. రాజకీయాల్లో మంచి విజన్ ఉన్న నేతగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు గుర్తింపు ఉంది. టెక్నాలజీని విరివిగా వినియోగించడంలో ఆయన దిట్ట. తెలంగాణ రాజధాని అభివృద్ధికి ఆయన విజనేకారణం. ఇప్పుడు ఏపీ సీఎంగా మరో సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకురాబోతున్నారు.ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రారంభించబోతున్న వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే అవసరం ఉండదు. ఇంట్లో నుంచే సేవలను పొందవచ్చు. డేట్ ఆఫ్ బర్త్, కులం, నివాసం, ఆదాయం వంటి 150 సర్వీస్‌లు ఆన్‌లైన్‌లో పొందవచ్చు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు తొలగించేందుకు ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నారు. సమయం వృథా కాకుండా ఉండడమే కాకుండా డబ్బులు ఆదా అవుతాయని అధికారులు పేర్కొంటున్నారుదేశంలో 64 లక్షల పెన్షన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. పెన్షన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ప్రజలకు ఇస్తుంది. హెల్దీ, వెల్దీ, హ్యాపీ సొసైటీ అనే లక్ష్యాలతో ప్రభుత్వం నూతన సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టబోతోంది. పేదరికం, ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటోంది. చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక పెన్షన్లు రెట్టింపు చేశారు. దీంతో పేదల ఆదాయం పెరిగింది.

ఇక రాష్ట్రవ్యాప్తంగా 199 అన్న క్యాంటీన్లద్వారా పేదల ఆకలి తీరుస్తున్నారు. ఇక పైపులైన్ ద్వారా వంటగాయస్ సరఫరాకు చర్యలు చేపడుతున్నారు. పండుగ సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని వివిధ వర్గాలకు పెండింగ్‌లో ఉన్న రూ,6,700 కోట్లు విడుదల చేశారు. ఈ ఏడాది పల్లెలకు పండుగ కళ వచ్చిందని సీఎం తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు పండుగలు కూడా ప్రశాంతంగా జరుపుకోలేకపోయారని తెలిపారు. ప్రతీపల్లె, ప్రతీ ఇల్లు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకే స్వర్ణాంధ్ర విజన్ ?2047 కు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.

# మధారపు మమత చూపు సజీవం


## నేత్రదానంతో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగు




**కమాన్‌పూర్,తెలంగాణ దిశ:**లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలని మరియు సదాశ య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలు సేకరణ రామగిరి మండలం సెంటినరీకాలనీ లో నివాసం ఉంటున్న (ఎస్ టి 2-977) మా దారపు కేశవరావు కమల పెద్ద కూతురు మమత (35) ఉదయం మృతి చెందడం జరిగింది. అనంతరం లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్స్ మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి మరియు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి గారు నేత్రదానంపై కుటుంబానికి అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు నేత్రదానానికి ఒప్పుకోవడం జరిగింది వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి లకు సమాచారం అందించగా వెంటనే కరీంనగర్ నుండి టెక్నీషియన్ గాజుల సతీష్ పంపించగా వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యుల సహకారం తో నేత్రాలను సేకరించి హైదరాబాదులోని ఎల్.వి.ప్రసాద్ ఐ బ్యాంక్ కి పంపించడం జరిగింది. ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించిన మమత తల్లిదండ్రులు కేశవరావు కమల మరియు కుటుంబ సభ్యులకు , వారి బంధుమిత్రులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలని మరియు సదాశయ ఫౌండేషన్ తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మృతురాలికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి, యాదవ్ ,అల్లెంకి రామారావు,డైరెక్టర్ మధుకర్ రెడ్డి యాదవ్, సదశయ ఫౌండేషన్ ఆర్గనైజేషన్ కొండ సమ్మయ్య, శ్రీకాంత్ రావు, గౌడ సత్యం,కొదటి రాము,రాజా శేఖర్ రెడ్డి,ప్రకాష్ రావు,భీం రావ్, సురేందర్ రావు,అంజలి రెడ్డి, పాపేశ్వర్ రావు,కపరబోయిన భాస్కర్, ఆనందం, పాషా,శ్రీనివాస్ రెడ్డి,సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గణనీయంగా పెరుగుతోన్న...

# ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరుగుతోం ది. సులభంగా డ్రైవింగ్ చేసే వీలుండడంతో మహిళలు సైతం వీటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఎలక్ట్రిక్ ఆటో డ్రైవర్లుగా మహిళలు సైతం పని చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ఒమేగా సెకిల మొబిలిటీ కంపెనీ మహిళల కోసం ప్రత్యేక ఆఫర్ తీసుకొచ్చింది. మహిళా డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా రూ పొందించిన పింక్ ఆటో రిక్షాలను చాలా తక్కువ ధరకే ఇస్తామని ప్రకటించింది. మహిళా డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా పింక్ ఆటో రిక్షాలను రూపొందిస్తున్నట్లు ఒమేగా సెకీ పేర్కొంది. దేశవ్యాప్తంగా మహిళా డ్రైవర్ల కోసం 2500 ఎలక్ట్రిక్ పింక్ ఆటో రిక్షాలను తక్కువ ధరలకే దశల వారీగా అందించనున్నట్లు తెలిపింది. తమ కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఈ పథకాన్ని ఢిల్లీలో ప్రారంభించినట్లు ఒమేగా సెకి తెలిపింది. అలాగే మహిళలకు ప్రభుత్వ బ్యాంకు నుంచి వెహికల్ లోన్ తీసుకుంటే వడ్డీలోనూ 1శాతం రాయితీ సైతం లభిస్తుందని కంపెనీ తెలిపింది మహిళా డ్రైవర్లకు తక్కువ ధరకే ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలను అందించేం దుకు తాము ఢిల్లీకి చెందిన లాభాపేక్ష లేని నారీ శక్తి సంస్థతో కలిసి పని చేస్తున్నామని ఒమేగా సెకి వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఉదయ్ నారంగ్ తెలిపారు. కొన్ని నెలల్లో ఈ పథకాన్ని బెంగళూరు, ఉత్తర కర్ణాటక, చైన్నల్లోనూ అమలు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే ఎంపిక చేసిన మహిళలకు డ్రైవింగ్‌లోనూ శిక్షణ ఇస్తామని, దీని ద్వారా మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పిస్తామని ఆయన తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా రూపొం దించినఎలక్ట్రిక్ పింక్ ఆటో రిక్షా ధర ఢిల్లీలో ఆన్ రోడ్ ధర రూ.2,59, 999గా ఉన్నట్లు ఒమేగా సెకి తెలిపింది. దీనికోసం ప్రభుత్వ బ్యాంకు ల్లోలోన్ తీసుకుంటే 1శాతం వడ్డీ రాయితీ సైతం లభిస్తుందని పేర్కొంది. సంప్రదాయ సీఎన్జీ ఆటో రిక్షాలతో పోలిస్తే ఈ సరికొత్త పింక్‌ఆటోల నిర్వహణ ఖర్చు పావు వంతు మాత్రమే ఉంటుందని తెలిపింది.ఈప్రత్యేక కార్యక్రమం ముఖ్యంగామహిళలు ఆర్థిక స్వావలంబన సాధించా లనే లక్ష్యంలో చేపట్టినట్లు కంపెనీ తెలిపింది.

# విభజన సమస్యలపై అడుగులు..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** 2014లో ఉమ్మడి ఏపీ విడిపోయి.. రెండురాష్ట్రాలుగా విడిపోయిన విషయం తెలిసిందే.అయితే.. ఆ తర్వాత.. కేంద్రంలో ప్రభుత్వం మారడంతో.. విభజన చట్టంలోని చాలా సమ స్యలు అపరిష్కృ తంగానే ఉండి పోయాయి. అప్పటి నుంచి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా కేంద్రానికి పలు రూపాల్లో విన్నపాలు చేస్తూనే ఉన్నాయి. అయితే.. ఎట్టకేలకు.. తాజాగా కే ంద్ర హోంశాఖ ఈ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టింది. ము ఖ్యంగా విభజన చట్టం-2014లో ని షెడ్యూల్ 9, 10లలోని స ంస్థలు, ఆస్తుల విభజనపై కేంద్రం దృష్టి పెట్టింది. అదేసమయంలో ఉమ్మడి ప్రాజెక్టుల పూర్తికి కూడా.. ప్రయ త్నాలు ప్రారంభించింది. దీంతో వడి వడిగానే ఈ సమస్యలు కొంతవ రకైనా పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. గత రెండుమాసాల్లో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సైతం ఆయా రాష్ట్రాల ప్రయోజనాలు పరిరక్షిస్తూనే.. విభజన చట్టంలోని అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కేంద్రాన్ని కోరారుఈ నేపథ్యంలో ఆయా సమస్యల పరిష్కారంపై దృష్టి పెడుతూ.. తాజాగా కేంద్ర హోం శాఖ నోట్ విడుదల చేసింది. షెడ్యూల్ 9లోని కార్పొరేషన్లు,కంపెనీల పంపకం అత్యంత కీలకంగా మారింది. అదేవిధంగా షెడ్యూల్ 10లోని సంస్థల విభజన(ఆర్టీసీ సహా ఇతర సంస్థలు)ను వేగంగా చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిసింది. అలాగే.. రెండు రాష్ట్రా ల్లో చేపట్టిన వివిధ మౌలిక సదుపాయాలు, విద్యా సంస్థల ప్రాజెక్టుల పురోగతిని కూడా కేంద్రం పరిశీలిస్తోంది.

అదేవిధంగా వెనుకబడిన జిల్లాలకు ఇచ్చే నిధుల విషయంపైనా కేంద్రంక్లారిటీ ఇచ్చేప్రయత్నం చేస్తోంది. ఈక్రమంలో ఏపీకి 350 కోట్లు,తెలంగాణకు 270 కోట్ల రూపాయలను ఇవ్వనుంది. దుగ్గరాజపట్నం వద్ద పోర్టు నిర్మాణానికి, కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కూడా త్వరలోనే మార్గం సుగమం కానుందని అధికార వర్గాలు చెబుతు న్నారు. సో..ఎలా చూసుకున్నా.. సుదీర్ఘ విరామంతర్వాత.. రెండు రాష్ట్రాల విభజన చట్టంలోని అపరిష్కృ తంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రం రెడీ అయింది.

# ఈయూతో కలిసి అమెరికా,చైనా ఉమ్మడి పోరు..!



బీజింగ్: అమెరికా–చైనా మధ్య వాణిజ్య యుద్ధం తారస్థాయికి చేరింది. అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ తాను ప్రకటించిన ప్రతీకార సుంకాల అమలును 90 రోజులపాటు నిలుపుదల చేసినా.. చైనాకు మాత్రం ఆ ఊరటనివ్వలేదన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం కూడా మరో 20 శాతం అదనపు సుంకాలు వేసి మొత్తం డ్రాగన్‌పై 145 శాతానికి చేర్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చైనా కూడా దీటుగా స్పందించింది. తమ దేశంలోకి వచ్చే అమెరికా వస్తూత్ప త్తులపై మరో 41 శాతం టారిఫ్‌లు పడుతాయని స్పష్టం చేసింది. దీంతో అమెరికాపై చైనా అదనపు సుంకాల భారం 84 శాతం నుంచి 125 శాతానికి పెరిగిపోయింది. పెంపు అమల్లోకి రానున్నది. కాగా, పరస్పర సుంకాలపై అమెరికాతో చర్చలకు సిద్ధమని చెప్తూనే.. బెదిరిం పులకు పాల్పడితే ఊరుకోబోమని చైనా హెచ్చరిస్తున్నది.ఇందుకు తగ్గట్టుగాన‌ట్రంప్ దూకుడుకు తగ్గట్టుగా జిన్‌పిన్ సర్కారు ముందుకెళ్తున్నది చూస్తూనే ఉన్నాం. ఇక అమెరికా టారిఫ్‌ల పెంపు అంశాన్ని ప్రపంచ ఆర్థిక చరిత్రలో ఓపెద్ద జోక్‌గా చైనా కస్టమ్స్ టారిఫ్ కమిషన్ అభివర్ణించింది. అంతేగాక 125 శాతం సుంకాల భారం వల్ల చైనాలో అమెరికా వస్తూత్పత్తులకు ఇక గిరాకీ ఉండబోదని, కాబట్టి మళ్లీ చైనాపై ట్రంప్ సుంకాలను పెంచినా.. దానికి మేమేమీ స్పందించబోమని కమిషన్ చెప్పింది. అయితే అమెరికా టారిఫ్‌లపై చివరిదాకా పోరాడుతామని పునరుద్ఘాటించింది.

**ఈయూతో కలిసి ఉమ్మడి పోరు:**

అమెరికా ప్రతీకార సుంకాలపై ఆయా దేశాల మద్దతు కూడగట్టే పనిలో బిజీబిజీగా ఉన్న చైనా.. యూరోపియన్ యూనియన్ (ఈ యూ) పైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నది. ఈయూ కూటమిలో చాలా దేశాలు ఉండటం, ట్రంప్ ఎక్కువగా టారిఫ్‌లు వేసిన దేశాల జాబితాలో అవీ భాగం కావడంతో ఆ వైపు నుంచి డ్రాగన్ పావులు కదుపుతున్నది. ఇందులో భాగంగానే తాజాగా చైనా అధ్యక్షుడు జీజిన్‌పిన్.. ఈ టారిఫ్ వార్‌పై ఉమ్మడి పోరుకు పిలుపునిచ్చారు.

అందులో భాగం కావాలని ఈయూను కోరారు. ఇక ఈ వాణిజ్య యుద్ధంలో ఎవరూ విజేత కాలేరన్న ఆయన ప్రపంచంపై ఈ తరహా విధానాలను అనుసరిస్తే ఒంటరిగా మిగిలిపోతారని ట్రంప్‌ను హెచ్చరించారు. ఇప్పటికే అమెరికా తీరుపై ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో చైనా ఫిర్యాదు చేసిన సంగతి విదితమే.

**టారిఫ్‌లకు బ్రేక్.. భారత్ ఏంచేయాలి?:** భారత్–అమెరికా మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అమలుకు చర్చలను వేగవంతం చేయాలని భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) అధ్యక్షుడు ఎస్‌సీ రల్హన్ సూచించారు. చైనాపై అధిక టారిఫ్‌ల నేపథ్యంలో అక్కడి ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలను ఆకర్షించి ఆ పెట్టుబడులు భారత్‌కు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని ఇండియా సెల్యూలార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) ఛైర్మన్ పంకజ్ మహీంద్రూ సలహా ఇచ్చారు. అల్యూమినియం ఉత్పత్తులపై అమెరికా ఈ ఏడాది మార్చిలోనే 25 శాతం అదనపు సుంకాలను వేసిందని, దీంతో టారిఫ్‌ల వాయిదా వల్ల తమకేమీ ఊరట దక్కలేదని భారతీయ మినరల్ ఇండస్ట్రీస్ సమాఖ్య అదనపు ప్రధాన కార్యదర్శి బీకే భాటియా అంటున్నారు. కాబట్టి అమెరికాతో చర్చల సందర్భంగా పరిశ్రమపైనా భారం తప్పేలా కృషి చేయాలని మోదీ సర్కారును కోరుతున్నారు.

టారిఫ్‌లు వాయిదాప డ్డప్పటికీ అమెరికాపై ఎక్కువగా ఆధారపడకపోవడమే భారత్‌కుమంచి దని, కనుక ఇతర దేశాల మార్కెట్లపై దృష్టిసారించి అక్కడిఎగుమతులు పెరిగేలా చూసుకోవాలని కేంద్రానికి ఈవై ఇండియాట్యాక్స్ పార్ట్‌నర్ బిపిన్ సప్రా సూచించారు. అమెరికాలో చైనా దిగుమతులపై 145 శాతానికి టారిఫ్‌లు చేరడంతో అక్కడ భారతీయ ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరగవచ్చని గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) అంచనా వేస్తున్నది. ఈ పరిస్థితిని అందిపుచ్చుకుంటే భారత్‌కు ఎ గుమతుల పరంగా లాభిస్తుందంటున్నది.

# 88 వేలకు రానున్న బంగారం..!



ఇటీవల కాలంలో ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. బంగారం ధరలు భారీగా తగ్గడం లేదా పెరగడం అనేది అంతర్జాతీయ మార్కెట్ల పై ఆధాంపడి ఉంటుంది సాధారణంగా స్టాక్ మార్కెట్లు పతనం అయినప్పుడు, బంగారం ధర పెరుగుతుంది. అదే సమయంలో స్టాక్ మార్కెట్ మళ్లీ లాభాల బాట పట్టినప్పుడు బంగారం ధర తగ్గుతుంది ఈ రెండింటికి దగ్గర సంబంధం ఉందిప్రపంచ మార్కెట్లో గత 10 రోజుల్లో బంగారం ఔన్సుకు 300 డాలర్ల వరకు తగ్గింది. అంటే ఔన్సుకు 3500 డాలర్ల నుంచి నుండి 3200 డాలర్లకు పడిపోయింది. బంగారం ధర తగ్గడానికి అమెరికా, చైనా ప్రధాన కారణాలుగా ఉన్నాయి. కార్మిక దినోత్సవం కారణంగా చైనాలో మే 5 వరకు సెలవులు ఉన్నాయి. దీని కారణంగా డిమాండ్ పడిపోయింది. దీంతో పాటు, అమెరికాలో సంతృప్తికరమైన ఉపాధి గణాంకాలు, అమెరికా-చైనా సుంకాల యుద్ధంలో సడలింపు సంకేతాలు, త్వరలో కొత్త ఒప్పందం కుదుర్చుకుంటుందనే ఆశల నేపథ్యంలో బంగారం ధరలను తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. అయితే భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి సంకేతాలు కనిపిస్తున్నాయని, అందువల్ల పెద్ద క్షీణతకు అవకాశం లేదని మరికొంత మంది చెబుతున్నారు. బంగారం ధరలు తగ్గడానికి అనేక ప్రధాన కారణాలు ఉన్నాయి. ప్రపంచ వాణిజ్య చర్చలపై మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడటంతో ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా, చైనాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తారు. చైనాకు సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు అమెరికా సుంకాలపై చర్చలను తిరిగి ప్రారంభించిందని పేర్కొన్నాయి. ఇది కాకుండా చైనాలో సెలవుల వల్ల కూడా బంగారం ధరలు తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. చైనాలో కార్మిక దినోత్సవ సెలవుల కారణంగా మే 1 నుంచి 5 వరకు మార్కెట్ మూసిశారు. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం వినియోగించే దేశం చైనా కాబట్టి ఈ కాలంలో డిమాండ్ తగ్గింది. అమెరికాలో ఉపాధి నివేదిక కూడా బంగారం ధరలపై ప్రభావం చూపింది. ఏప్రిల్‌లో అమెరికాలో 1.77 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించారని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ వారం బంగారం క్షీణత వార్తల్లో నిలిచినప్పటికీ బంగారానికి దీర్ఘకాలిక మద్దతు బాగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దానిని బలపరిచే అనేక అంశాలు ఉన్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నేపథ్యంలో బంగారం ధరలు ఇంక తగ్గవని కొంత మంది నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారంలో పెట్టేందుకు ఎక్కువగా ఇష్టపడతారు. గతేడాది ఏప్రిల్ నెలలో 10గ్రాముల 24క్యారట్ల గోల్డ్ రేటు రూ.75వేలుగా ఉంది. అప్పటి నుంచి దాదాపు 25శాతం వరకు గోల్డ్ రేటు పెరిగింది. 2025 ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టగానే చైనా సహా ప్రపంచ దేశాలు అన్నింటిపైన సుంకాలు పెంచేశారు. వాణిజ్య యుద్ధం కారణంగా బంగారం ధరలు రికార్డు స్థాయిలను నమోదు చేశాయి. ప్రస్తుతం గోల్డ్ రేటు క్రమంగా తగ్గుతుంది.ఏంజెల్ వన్‌లో కమోడిటీస్, కరెన్సీల చీఫ్ టెక్నికల్ రీసెర్చ్ అనలిస్ట్ తేజస్ అనిల్ షిగ్రేకర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. దక్షిణ కొరియా, జపాన్, భారతదేశంతో సంభావ్య వాణిజ్య ఒప్పందాల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచనలతోపాటు.. చైనా, అమెరికా మధ్య ట్రేడ్ వార్ ఉధృతి కూడా కాస్త తగ్గుముఖం పట్టింది. దీంతో బంగారం ధరలు తగ్గుదలకు కారణం అవుతున్నాయని తెలిపారు.నిర్మల్ బ్యాంగ్ కమోడిటీస్ రీసెర్చ్ హెడ్ కునాల్ షా మాట్లాడుతూ.. రాబోయే మూడు నుంచి



నాలుగు నెలల్లో అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సు కు 3,000 డాలర్ల లేదా 2,950 డాలర్లకు చేరుకుంటుంది. భారత్ లో 10గ్రాముల 24క్యారట్ల గోల్డ్ రేటు రూ. 88,000 దిగువకు పడిపోతుందని ఆయన అంచనా వేశారు. ఇదే అభిప్రాయాన్ని ఏంజెల్ వన్ కు చెందిన అనిల్ షిగ్రేకర్ వ్యక్తం చేశారు. వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం వల్ల బంగారంపై ఇన్వెస్టర్ల పెట్టుబడి తగ్గుతుందని, తద్వారా రాబోయే కొద్దికాలంలో గోల్డ్ రేటు మరింత తగ్గుతుందని అంచనా వేశారు.బంగారాన్ని సేఫ్ ఇన్వెస్ట్మెంట్ అని పిలుస్తారు. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా బంగారానికి డిమాండ్ ఏర్పడి ధరలు భారీగా పెరుగుతాయి. అయితే మళ్లీ స్టాక్ మార్కెట్లో లాభాల బాట పట్టిందంటే ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం నుంచి తొలగించి స్టాక్ మార్కెట్లో పెడతారు.




## మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది..!



సోషల్‌మీడియా ట్రోలర్స్‌పై అగ్ర కథానాయిక త్రిష ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిది విషపూరిత మనస్తత్వమని, అలాంటి వారు రాత్రిళ్లు ప్రశాంతంగా ఎలా నిద్రపోగలుగుతారని ప్రశ్నించింది. 'పనీపాట లేకుండా ఖాళీగా ఉంటూ పిచ్చి పోస్ట్‌లతో కాలక్షేపం చేయడమేనా మీ పని? నిజంగా మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది. అలాగే మీతో పాటు ఉండే సన్నిహితులు, స్నేహితుల విషయంలో బాధగా అనిపిస్తున్నది. పిరికివారు, మానసిక స్థితి సరిగ్గా లేని వారు మాత్రమే అకారణంగా విద్వేషాన్ని ప్రదర్శిస్తారు. మీ అందరికి మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆ దేవున్ని కోరుకుంటున్నా' అని త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. గతంలో కూడా సోషల్‌మీడియా తప్పుడు వార్తలపై త్రిష అసహనం వ్యక్తం చేసింది. అజిత్‌తో కలిసి త్రిష నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందు కొచ్చింది. ఈ సినిమాలో త్రిష పర్‌ఫార్మెన్స్‌పై కొందరు ట్రోల్స్ చేశారు. తమిళ అమ్మాయి అయివుండి వేరే వాళ్లతో డబ్బింగ్ చెప్పించడం ఏ మాత్రం బాగోలేదని విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో ట్రోలర్స్‌ను ద్ధేశించి త్రిష తాజా పోస్ట్ పెట్టిందని అంటున్నారు.

## 5 నిమిషాల పాట కోసం..
## రూ.1 కోటి తీసుకున్న మిల్కీ బ్యూటీ...



మిల్క్ బ్యూటీ తమన్నా ఒకవైపు సినిమాల్లో హీరోయిన్‌గా తన కెరీర్‌ను విజయవంతంగా కొనసాగిస్తూనే స్పెషల్ సాంగ్స్‌లో తన డ్యాన్స్‌తో వెరిసిపోతోంది. రీసెంట్‌గా వచ్చిన చాలా సినిమాలలో తమన్నానే స్పెషల్ సాంగ్‌లో మెరిసింది. దీంతో స్పెషల్ సాంగ్ అంటే తమన్నానే అనేంతగా ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించింది ఈ భామ. ఏ పాటైనా సరే,తన అద్భుతమైన డ్యాన్స్ స్కిల్స్, సహజమైన ఎక్స్‌ప్రెషన్స్‌తో ప్రేక్షకులను అలరిస్తూ కట్టిపడేస్తోంది. అందుకే నిర్మాతలు స్పెషల్ సాంగ్ కోసం ముందుగా తమన్నానే సంప్రదిస్తున్నారు, ఆమె మ్యాజిక్ సినిమాకు మరింత ఆకర్షణను జోడిస్తుందని నమ్ముతున్నారు.ఈ క్రమంలోనే తమ్ము బ్యూటీ బాలీవుడ్ నుంచి వస్తున్న రైడ్ 2 చిత్రంలో ఒక స్పెషల్ సాంగ్‌లో నటించింది. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో వాణికపూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాకు రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో తమన్నా నషా అనే ప్రత్యేక గీతంలో నటించి అలరించింది. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ పాట 24 గంటల్లోనే 12 మిలియన్ వ్యూస్ సాధించి, యూట్యూబ్?లో టాప్? ట్రెండింగ్?లో దూసుకొళ్తోంది.

అయితే ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న ఈ స్పెషల్ సాంగ్ కోసం తమన్నా ఎంత రెమ్యూనరేషన్ తీసుకుందనే చర్చ బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. హీరోయిన్‌గా భారీ పారితోషికం అందుకునే ఈ మిల్క్ బ్యూటీ, స్పెషల్ సాంగ్స్ కోసం కూడా దాదాపు అదే స్థాయిలో వసూలు చేస్తుందని టాక్. ఈ నేపథ్యంలో 'నషా' పాటలో తన అద్భుత డాన్స్‌తో మెరిసిన తమన్నా, ఏకంగా రూ.1 కోటి రెమ్యూనరేషన్ అందుకున్నట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. కేవలం 5 నిమిషాల స్క్రీన్ ప్రెజెన్స్ కోసం తమ్ము భారీగా డిమాండ్ చేసిందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.


## కేన్స్‌లో 'హోమ్ బౌండ్'

ఇషాన్ ఖట్టర్, జాన్వీకపూర్ కీలక పాత్రల్లో నటించిన 'హోమ్ బౌండ్' చిత్రం ప్రతిష్టాత్మక కేన్స్ అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శితం కానుంది. 'అన్ సర్టెన్ రిగార్డ్' కేటగిరిలో ఈ సినిమాను స్క్రీనింగ్ చేయబోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా కళాత్మక విలువలతో రూపొందిం చిన చిత్రాలను ఈ విభాగంలో ప్రదర్శిస్తారు. హైదరాబాద్‌కు చెందిన నీరజ్ ఘైవాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఆయన తొలిచిత్రం 'మసాన్' (2015) సైతం కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శనకు ఎంపిక కావడం విశేషం. మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్ వేదికగా జరగనున్న 78వ కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో 'హోమ్ బౌండ్' చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. తన సినిమా కేన్స్‌కు ఎంపిక కావడం పట్ల జాన్వీక పూర్ ఇన్‌స్టా వేదికగా ఆనందం వ్యక్తం చేసింది. భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి తెలియజెప్పిన క్షణాలివని, ఇది తన బృందం మొత్తానికి దక్కిన గౌరవమని వ్యాఖ్యానించింది. భారతీయ కథల గొప్పదనాన్ని ప్రపంచం గుర్తిస్తున్నదని చిత్ర నిర్మాతల్లో ఒకరైన కరణ్‌జోహార్ అన్నారు.



## థాజ్జ్ ద వైబ్" అంటూ రష్మిక మందన్న పోస్ట్..

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఈ బ్యూటీ పుష్ప, యానిమల్ వంటి చిత్రాలతో డబుల్‌స్టార్ డమ్ సంపాదించుకుంది. ముఖ్యంగా పుష్ప రెండు భాగాల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సరసన నటించి ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. రీసెంట్‌గా ఈ రష్మిక మందన్న అద్భుతమైన చిత్రం ఛావాలో నటించి మెప్పించిది. తన అద్భుతమైననటనతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్ని కొల్లగొట్టింది. ప్రారంభంలో ఈ బ్యూటీ నటించిన సినిమాలు కూడా హిట్ టాక్ సొంతం చేసుకున్నాయని చెప్పుకోవచ్చు. మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. ఛలో, గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వంటి సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇకపోతే ఈ బ్యూటీ అటు సినిమాల్లో బిజీగా ఉన్నప్పటికీ.. సోషల్ మీడియాలోని అభిమానుల తోతరచూటచ్‌లో ఉంటుంది. తరచూ ఏదోఒక పోస్ట్‌తోఅభి మానుల్ని ఆకట్టుకుంటోంది. తాజాగా రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓపోస్‌పెట్టింది. "కొన్నిసార్లు మీరు పోజులు ఇవ్వడం.. ఇతర పనులతో చాలా పని పూర్తి చేసినప్పుడు మీకు



ఏమీ చేయాలని అనిపించదు. కానీ మీ బెస్టీ మిమ్మల్ని తిరిగి పొందారు. థాజ్జ్ ద వైబ్" అంటూ రష్మిక మందన్న రాసుకొచ్చింది. ఇకపోతే రీసెంట్‌గా ఈ ముద్దుగుమ్మ పుట్టిన రోజును గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్న విషయం తెలిసిందే.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215